




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు



సంపుటి : 11 సంచిక : 224 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు ఆదివారం 20 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 224 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE SUN 20 APRIL 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


# విజయసాయి ఒక బట్టేబాజ్... త్వరలోనే అతడి చరిత్ర మొత్తం చెబుతా

- ఏపీ లిక్కర్ స్కాం కేసులో రాజ్ కసిరెడ్డిపై తీవ్ర ఆరోపణలు
- ఇప్పటి వరకు రెండు సార్లు నోటీసులు ఇచ్చిన సిట్
- అజ్ఞాతం నుంచి ఆడియో సందేశం వెలువరించిన రాజ్ కసిరెడ్డి



పెన్ పవర్ డెస్క్:ఏపీ లిక్కర్ స్కాం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజ్ కసిరెడ్డి తాజాగా ఓ ఆడియో సందేశం వెలువరించారు. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి తనపై చేసిన ఆరోపణల పట్ల ఆయన ఈ ఆడియో క్లిప్పింగ్ ద్వారా బదులిచ్చారు. ఏపీ లిక్కర్ స్కాంను దర్యాప్తు చేస్తున్న సిట్ వరుస నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో, రాజ్ కసిరెడ్డి అజ్ఞాతం నుంచి ఆడియో సందేశం పంపడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఆడియో క్లిప్పింగ్ లో రాజ్ కసిరెడ్డి ఏమన్నారంటే... "లిక్కర్ స్కాం కేసుకు సంబంధించి సిట్ అధికారులు నాకు రెండు సార్లు నోటీసులు పంపారు. నాపై వచ్చిన ఆరోపణల పట్ల నేను న్యాయపరంగా పోరాటం చేస్తున్నా. సిట్ నోటీసులపై న్యాయస్థానాన్ని ఆశ్రయించాను. నిర్ణీత సమయం ఇచ్చి నోటీసులు ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. న్యాయపరమైన రక్షణ కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించాను. ముందస్తు బెయిల్ కోసం కూడా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశాను. ప్రస్తుతం సుప్రీంకోర్టు ఉత్తర్వుల కోసం ఎదురుచూస్తున్నా. మద్యం కుంభకోణంతో నాకు ఎలాంటి సంబంధం లేదు. నాపై విజయసాయిరెడ్డి చేసిన ఆరోపణల్లో నిజం లేదు. న్యాయపోరాటం ముగిశాక మీడియాను పిలిచి విజయసాయిరెడ్డి చరిత్ర మొత్తం చెబుతా" అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాజ్ కసిరెడ్డి... విజయసాయిని 'బట్టేబాజ్ మనిషి' అని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో ఒకవైపు వాదనలు విని మీడియాలో వార్తలు ప్రసారం చేయొద్దని, తన వాదన కూడా వినాలని, త్వరలోనే మీడియా

వివరాలు 2లో..

## వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చక్రం తిప్పింది విజయసాయియే

- విజయసాయిరెడ్డికి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన వైవీ సుబ్బారెడ్డి
- జగన్ కోటరీ గురించి తీవ్ర విమర్శలు గుప్పించిన విజయసాయిరెడ్డి
- వైసీపీపై అభియోగాలు మోపేందుకు విజయసాయి చూస్తున్నారన్న సుబ్బారెడ్డి



పెన్ పవర్ డెస్క్:ఏపీ లిక్కర్ స్కామ్ కేసు విచారణకు రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి నిన్న హాజరైన సంగతి తెలిసిందే. విచారణ అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ జగన్ కోటరీ గురించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

వివరాలు 2లో..

## విజయనగరం జిల్లా పోలీస్ స్టేషన్ లో శ్రీరెడ్డి

- చంద్రబాబు, పవన్, లోకేశ్ లపై దారుణ వ్యాఖ్యలు చేసిన శ్రీరెడ్డి
- శ్రీరెడ్డిపై కేసు నమోదు చేసిన పోలీసులు
- పూసపాటిరేగ పోలీస్ స్టేషన్ కు వచ్చిన శ్రీరెడ్డి

వివరాలు 2లో..




## ఇంతకీ రాజ్ కసిరెడ్డి ఎక్కడ...?

- ఏపీలో లిక్కర్ స్కాంలో రాజ్ కసిరెడ్డిపై తీవ్ర ఆరోపణలు
- ఆడియో సందేశం వెలువరించిన రాజ్
- దాంతో అతడి ఆచూకీపై మరోసారి చర్చ

పెన్ పవర్ డెస్క్:ఏపీ లిక్కర్ స్కాంలో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజ్ కసిరెడ్డి తాజాగా ఆడియో సందేశం వెలువరించిన నేపథ్యంలో, ఆయన ఎక్కడున్నారన్న విషయం మరోసారి చర్చనీయాంశంగా మారింది. రాజ్ కసిరెడ్డి ఆచూకీపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. గత ఏడాది ఆగస్టు 23న ఆయనపై లుక్ అవుట్ సర్క్యులర్ జారీ చేసినప్పటికీ, ఆయన నేపాల్ మీదుగా స్కాట్లాండ్ పారిపోయి, అక్కడి నుంచే న్యాయ పోరాటం చేస్తున్నారని, ఈ ఆడియో కూడా అక్కడి నుంచే పంపి ఉంటారని ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ వాదనల పట్ల పోలీసు వర్గాల నుంచి ఎలాంటి స్పందన లేదు. కసిరెడ్డి దేశం విడిచి వెళ్లలేదని, డిజిటల్ ఆధారాలు

వివరాలు 2లో..

## ఆఫ్ఘనిస్థాన్ లో భూకంపం... భారత్, పాక్ లోనూ ప్రకంపనలు



- ఆఫ్ఘనిస్థాన్‌లో 5.8 తీవ్రతతో భూకంపం నమోదు
- ఉత్తర భారత్‌లోని ఢిల్లీ, జమ్మూకశ్మీర్‌లో ప్రకంపనలు
- పాకిస్థాన్‌లో పలు ప్రాంతాల్లో కంపించిన భూమి

పెన్ పవర్ డెస్క్: మధ్యాహ్నం ఆఫ్ఘనిస్థాన్‌లో సంభవించిన భూకంపం ప్రభావం ఉత్తర భారతదేశంపైనా పడింది. ఢిల్లీ-ఎన్‌సీఆర్, జమ్మూకశ్మీర్ సహా పలు ప్రాంతాల్లో భూమి కంపించడంతో ప్రజలు స్వల్ప భయాందోళనలకు గురయ్యారు. అయితే, భారత్‌లో ఎక్కడా ఆస్తి లేదా ప్రాణ

వివరాలు 2లో..

## హైదరాబాద్‌లోని నిమ్స్ అత్యవసర విభాగంలో మంటలు

- ఐదో అంతస్తులో మంటలు కిటికీల నుంటి దట్టమైన పొగలు
- కిటికీ నుంచి దట్టమైన పొగలు రావడంతో బయటకు పరుగు
- మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది




పెన్ పవర్ డెస్క్:హైదరాబాద్, నిమ్స్ ఆసుపత్రి అత్యవసర విభాగంలో అగ్ని ప్రమాదం జరిగింది. అత్యవసర విభాగంలోని ఐదో అంతస్తులో మంటలు వచ్చాయి. కిటికీల నుంచి దట్టమైన పొగలు బయటకు రావడంతో ఆసుపత్రిలో ఉన్న వారు అందరూ బయటకు పరుగు తీశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలికి చేరుకొని మంటలను అదుపు చేస్తున్నారు. ఈ ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## మిథున్ రెడ్డిని 8 గంటల పాటు ప్రశ్నించిన సిట్ అధికారులు

- ఏపీలో లిక్కర్ స్కాం ప్రకంపనలు
- విచారణ ముమ్మరం చేసిన సిట్
- మిథున్ రెడ్డిని పలు కోణాల్లో ప్రశ్నించిన సిట్




పెన్ పవర్ డెస్క్:ఏపీ మద్యం కుంభకోణం కేసుకు సంబంధించి ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణను వేగవంతం చేసింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అనుసరించిన మద్యం విధానం, ధరల నిర్ణయం, బ్రాండ్ల ఎంపిక, మద్యం సరఫరాదారులతో కుమ్మక్కు వంటి ఆరోపణలపై సిట్ దృష్టి సారించింది.

వివరాలు 2లో..

## ఏపీ టీడీపీ ఎమ్మెల్యేకు హైదరాబాద్ హైడ్రా షాక్

### కొండాపూర్ లోని ఫామ్ హౌస్ కూల్చివేత




పెన్ పవర్ డెస్క్:హైడ్రా దూకుడు పెంచింది.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతోంది హైడ్రా.. ఆక్రమణలకు పాల్పడింది ఎవరన్నది చూడకుండా కూల్చివేతలే టార్గెట్ గా వెళ్తున్న హైడ్రా ఇప్పుడు ఏపీ టీడీపీ ఎమ్మెల్యేకు భారీ షాక్ ఇచ్చింది. ఏపీలోని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు చెందిన ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు. శనివారం

వివరాలు 2లో..

## నిద్ర మొహం బైడెన్... అమెరికా చరిత్రలోనే అత్యంత చెత్త ప్రెసిడెంట్

- మాజీ అధ్యక్షుడు బైడెన్‌పై ట్రంప్ తీవ్ర విమర్శలు
- లక్షల మంది నేరస్థులు దేశంలోకి వచ్చారని ఆరోపణ
- వారిలో హంతకులు, డ్రగ్ డీలర్లు, ఖైదీలున్నారని ట్రంప్ వ్యాఖ్య
- నేరస్థులను బయటకు పంపడమే తన పని అని స్పష్టం
- MAGA నినాదాన్ని పునరుద్ఘాటించిన ట్రంప్

పెన్ పవర్ డెస్క్:అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్... మాజీ అధ్యక్షుడు జో బైడెన్‌పై, ఆయన అనుసరించిన వలస విధానాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నిద్ర మొహం బైడెన్ అసమర్థ పాలన, లోపభూయిష్టమైన సరిహద్దు విధానాల

వివరాలు 2లో..




## వ్యభిచారం కేసు పెడతానని కృష్ణవేణిని సీఐ బెదిరించారు


- వెంకయ్యనాయుడు, లోకేశ్ పై కృష్ణవేణి అనుచిత పోస్టులు
- గుంటూరు జిల్లా జైల్లో రిమాండ్ లో ఉన్న కృష్ణవేణి
- కృష్ణవేణి పట్ల దాచేపల్లి సీఐ దారుణంగా వ్యవహరించారన్న అంబటి

వివరాలు 2లో..



## కొనసాగుతున్న ఉపరితల ద్రోణి... ఏపీకి వర్ష సూచన

- మహారాష్ట్ర నుంచి తమిళనాడు వరకు ద్రోణి
- సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతున్న ద్రోణి
- ఏపీలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు



పెన్ పవర్ డెస్క్:ఉత్తర మధ్య మహారాష్ట్ర నుంచి గల్ఫ్ ఆఫ్ మన్నార్ వరకు ఉపరితల ద్రోణి ఏర్పడింది. ఈ ద్రోణి తెలంగాణ, కర్ణాటక, రాయలసీమ, తమిళనాడు మీదుగా కొనసాగుతోంది. సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో

వివరాలు 2లో..

## కుట్రలు, కుతంత్రాలతో విశాఖ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నారు

- మేయర్ ను కూటమి ప్రభుత్వం అప్రజాస్వామికంగా గద్దె దించిందన్న కన్నబాబు
- కూటమి పాలనలో అధర్మం రాజ్యమేలుతోందని విమర్శ
- విలువలు లేని వ్యక్తి చంద్రబాబు అని మండిపాటు



పెన్ పవర్ డెస్క్:విశాఖ మేయర్ పీఠాన్ని కూటమి కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని కూటమి ఖూనీ చేసిందని వైసీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు అన్నారు. కుట్రలు, కుతంత్రాలతో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నారని విమర్శించారు. యాదవ మహిళకు మేయర్ పదవిని జగన్ ఇచ్చారని... ఆమెను అప్రజాస్వామికంగా కూటమి ప్రభుత్వం గద్దె దించిందని మండిపడ్డారు. చావుబతుకుల మధ్య కూటమి సర్కార్ మ్యాజిక్ ఫిగర్ కు చేరుకుందని కన్నబాబు ఎద్దేవా చేశారు. కూటమి పాలనలో అధర్మం రాజ్యమేలుతోందని అన్నారు

వివరాలు 2లో..

## మజ్లిస్ పార్టీని గెలిపిస్తే వారిని పాతరేస్తాం

- మజ్లిస్‌ను గెలిపించేందుకే బీఆర్ఎస్ ఓటింగ్‌కు దూరంగా ఉంటోందని వ్యాఖ్య
- కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని ఆరోపణ
- ఓటింగ్‌లో పాల్గొనకపోవడం అంటే ప్రజాస్వామ్యాన్ని ధిక్కరించినట్లేనని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో మజ్లిస్ పార్టీని గెలిపించేందుకే బీఆర్ఎస్ ఓటింగ్‌కు దూరంగా ఉంటోందని బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపించారు. భాగ్యనగరంలో మజ్లిస్ పార్టీని గెలిపిస్తే బీఆర్ఎస్ పార్టీని పాతరేస్తామని

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

### జవాబు జగన్ చెప్పాల్సిందే..
### ఇలా అయితే ఎవరుంటారు పార్టీలో?

మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి మాటలను చూస్తుంటే ఒక్కటి మాత్రం అర్థం అవుతుంది. ఈ పరిస్థితిని జగన్ చేజేతులానే తెచ్చుకుంటున్నారు. నమ్మకమైన వారిని కూడా స్వయంగా జగన్ దూరం చేసుకుంటున్నారు. విజయసాయిరెడ్డి చెప్పే విషయాల్లో నిజాయితీ కనిపిస్తుంది. ఎందుకంటే సాయిరెడ్డి జగన్ పై ఎలాంటి దూషణలు చేయడం లేదు. అలాగే మద్యం కుంభకోణం విషయంలో డబ్బులు చేతులు మారాయన్న విషయం కూడా తనకు తెలియదనే సిట్ అధికారులకు చెప్పినట్లు తెలిసింది. అయితే రాజ్ కసిరెడ్డిపైనే ఆయన అక్కసు అంతా వెళ్లగక్కినా, జగన్ మాత్రమే కాదు ఆయన చుట్టూ ఉన్న కోటరీపైనే విజయసాయిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కావాలని తప్పుదోవ పట్టిస్తూ...**

జగన్ ను కొందరు కావాలని తప్పుదోవ పట్టించేలా వ్యవహరించారని అంటున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు నెలల నుంచి తనను జగన్ దూరం పెడుతున్నారని ఆయన చెబుతున్న మాటల్లో వాస్తవముంది. ఎందుకంటే అప్పటి వరకూ ఉత్తరాంధ్ర కో-ఆర్డినేటర్ గా ఉన్న విజయసాయిరెడ్డిని తప్పించి వైవీ సుబ్బారెడ్డికి బాధ్యతలను అప్పగించడంతోనే అందరికీ అర్థమయింది. దీంతో పాటు సాయిరెడ్డితో జగన్ అనుబంధాన్ని కట్ చేయడానికి అనేక మంది గత ఐదేళ్లలో కీలకంగా పనిచేశారన్నది కూడా వాస్తవమే. నిజానికి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నుంచి జగన్ వరకూ విజయసాయిరెడ్డి కేవలం ఆడిటర్ గా మాత్రమే కాకుండా సొంత ఇంట్లో సభ్యుడిగా వ్యవహరించారు.

**నమ్మకమైన వారికే...**

జగన్ తో పాటు పదహారు నెలలు జైలుకు కూడా వెళ్లి వచ్చారు. జగన్ అధికారంలో లేనప్పుడు, ఉన్నప్పుడు సాయిరెడ్డి జగన్ మీద ఈగ వాలనిచ్చే వారు కాదు. అలాగే ప్రత్యర్థి పార్టీలపై సోషల్ మీడియాలో ఒక రేంజ్ లో ధ్వజమెత్తేవారు. సాయిరెడ్డి జగన్ ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో కూడా ఎక్కువ సార్లు సీఎం క్యాంప్ కార్యాలయంలో కూడా కనిపించే వారు కాదు. జగన్ తనకు ఢిల్లీలో అప్పగించిన బాధ్యతలను పూర్తి చేయడం వరకు మాత్రమే ఆయన పరిమితమయ్యారు. నాడు బీజేపీతో సంబంధాలు మంచిగా కొనసాగేలా సాయిరెడ్డి ఢిల్లీలో ఉండి పనులు చక్కబెట్టేవారు. ఒకరకంగా జగన్ ఐదేళ్ల పాటు ఢిల్లీ విషయాలను సాయిరెడ్డి మర్చిపోయేటట్లు చేశారు.

**సాధారణ నేతల పరిస్థితి ఏంటి?**

అలాంటి సాయిరెడ్డిని జగన్ దూరం చేసుకోవడం స్వయం కృతాపరాధం కాదా? జగన్ ఇక ఎవరిని నమ్ముతారు? తనంటే ఇష్టపడేవారిని, ప్రేమించే వారిని అధికారంలోకి వచ్చిన తర్వాత చెప్పుడు మాటలు విని దూరం చేసుకుంటే ఇక ఆయనకు ఎవరు మద్దతుగా నిలుస్తారు. కొన్నేళ్ల నుంచి నమ్మిన వ్యక్తినే జగన్ దూరం చేస్తే ఇక సాధారణ నేతల పరిస్థితి ఏంటని ఎవరికైనా ఆలోచన రాకమానదు. అందుకే జగన్ ఆలోచన కరెక్ట్ కాదు. ఇప్పుడు కోటరీ వాళ్లను కూడా దూరం చేయరని గ్యారంటీ ఏముంది? అందుకే జగన్ కు అందరూ దూరమవుతున్నారు. సొంత బంధువైన బాలినేని వంటి వారు మాత్రమే దూరమయితే ఇక మామూలు రాజకీయ నేతల మాటేమిటన్న సందేహం సహజంగా వైసీపీలో కొనసాగే నేతల్లో కలుగుతుంది. దీనికి జవాబు జగన్ చెప్పాల్సిందే.

# వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చక్రం తిప్పింది విజయసాయియే

- మొదటి పేజీ తరువాయి

కోటరీ వల్ల తాను చాలా ఇబ్బంది పడ్డానని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో విజయసాయిరెడ్డికి వైసీపీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.
వైసీపీ నుంచి వెళ్లిపోయిన తర్వాత పార్టీపై ఏదోరకంగా అభియోగాలు మోపాలని విజయసాయి చూస్తున్నారని సుబ్బారెడ్డి అన్నారు. ఆయన చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని చెప్పారు. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లు చక్రం తిప్పింది విజయసాయేనని... పార్టీలో కోటరీ ఉందో, లేదో ఆయనకు తెలియదా? అని ప్రశ్నించారు. కోటరీ నడిపింది ఎవరో ఆయనకు తెలియదా? అని అడిగారు.
వైసీపీలో నెంబర్ 2 నుంచి 2 వేల స్థానానికి పడిపోయానని విజయసాయి అన్నారని... పార్టీలో నెంబర్ 2 అనేదే లేదని నెంబర్ వన్ నుంచి 100 వరకు అన్నీ జగనేనని సుబ్బారెడ్డి చెప్పారు.
వైసీపీ హయాంలో ఎలాంటి స్కాములు జరగలేదని... తమ పార్టీ నేతలపై కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతోందని విమర్శించారు. లిక్కర్ స్కామ్ అంటూ కొందరిని భయపెట్టి లొంగదీసుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అన్నింటిపైనా న్యాయపోరాటం చేస్తామని చెప్పారు.

# విజయనగరం జిల్లా పోలీస్ స్టేషన్ లో శ్రీరెడ్డి

**పెన్ పవర్ డెస్క్:** నటి శ్రీరెడ్డిని విజయనగరం జిల్లా పూసపాటిరేగ పోలీసులు విచారిస్తున్నారు. ఎన్నికలకు ముందు ప్రస్తుత సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ లపై దారుణమైన వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన శ్రీరెడ్డి ఈరోజు పోలీస్ స్టేషన్ లో విచారణకు హాజరయింది. విచారణకు హాజరు కావాలంటూ పోలీసులు నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో ఆమె పోలీస్ స్టేషన్ కు వచ్చింది. పీఎస్ కు వచ్చిన ఆమెను పోలీసులు విచారిస్తున్నారు. జగన్ సీఎంగా ఉన్న సమయంలో శ్రీరెడ్డి అడ్డూఅదుపు లేకుండా చెలరేగిపోయింది. మహిళ అనే విచక్షణ కూడా లేకుండా సోషల్ మీడియా వేదికగా బండ బూతులు
మాట్లాడింది. అయితే ఎన్నికల్లో కూటమి గెలిచిన వెంటనే ఆమె స్వరం మార్చింది. తనను క్షమించాలని, ఇకపై రాజకీయాల గురించి మాట్లాడనని ఆమె వేడుకుంది. 'నారా లోకేశ్ అన్నయ్యా క్షమించండి' అంటూ బహిరంగంగా క్షమాపణలు కూడా చెప్పింది. అయితే ఆమెపై తీవ్ర ఆగ్రహంతో ఉన్న కూటమి కార్యకర్తలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ఆమెపై కేసు నమోదు చేసిన పోలీసులు... విచారణకు హాజరు కావాలని నోటీసులు ఇచ్చారు. దీంతో ఆమె విచారణకు హాజరయ్యారు.

# కొనసాగుతున్న ఉపరితల ద్రోణి...
# ఏపీకి వర్ష సూచన

- మొదటి పేజీ తరువాయి

ఉపరితల ద్రోణి విస్తరించి ఉందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది. కాగా, ద్రోణి ప్రభావంతో కోస్తాంధ్రలో తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముంది. కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడతాయని, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ సంస్థ పేర్కొంది. రాయలసీమలోనూ ఇదే తరహాలో వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఈ నెల 25 వరకు రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని తెలిపింది. కాగా, ఏపీలో రాగల 4 రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీల వరకు పెరిగే అవకాశముందని, ఆ తర్వాత స్వల్పంగా తగ్గవచ్చని ఐఎండీ వివరించింది.

## విజయసాయి ఒక బట్టేబాజ్...
## త్వరలోనే అతడి చరిత్ర మొత్తం చెబుతా

- మొదటి పేజీ తరువాయి

ముందుకు వచ్చి విజయసాయి వ్యవహారంతో సహా అన్ని విషయాలు చెబుతానని వెల్లడించారు. కాగా, సిట్ నోటీసులకు తాను స్పందించానని రాజ్ కసిరెడ్డి వెల్లడించారు. నోటీసులపై తన న్యాయవాదులను సంప్రదించగా, సిట్ మిమ్మల్ని సాక్షిగా పేర్కొంటోందని, అయితే అరెస్ట్ చేసే అవకాశముందని వారు చెప్పారని వివరించారు. తనకు సిట్ రెండుసార్లు నోటీసులు ఇచ్చిందని కసిరెడ్డి ఆడియోలో అంగీకరించారు. మొదటి నోటీసు తాను లేని సమయంలో తన తల్లికి ఇచ్చారని, రెండో నోటీసు మెయిల్ ద్వారా పంపి మరుసటి రోజే విచారణకు రమ్మన్నారని తెలిపారు. విచారణకు సహకరించడానికి తాను సిద్ధంగా ఉన్నానని, అయితే తనను ఎందుకు విచారణకు పిలుస్తున్నారో స్పష్టం చేయాలని సిట్ ను కోరినట్లు తెలిపారు.

# మిథున్ రెడ్డిని 8 గంటల పాటు ప్రశ్నించిన సిట్ అధికారులు

- మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలో పలువురు కీలక వ్యక్తులను విచారిస్తోంది.
ఈ క్రమంలో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి నేడు విజయవాడలోని సిట్ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. అధికారులు ఆయన్ను సుదీర్ఘంగా ప్రశ్నించారు. శనివారం ఉదయం సిట్ కార్యాలయానికి చేరుకున్న మిథున్ రెడ్డిని, అధికారులు దాదాపు ఎనిమిది గంటల పాటు విచారించారు. ఈ సుదీర్ఘ విచారణలో భాగంగా, మద్యం కుంభకోణానికి సంబంధించిన పలు కీలక అంశాలపై, ముఖ్యంగా కొన్ని డిస్టిలరీలకు అనుకూలంగా వ్యవహరించారన్న ఆరోపణలపై సిట్ అధికారులు ఆయన్ను ప్రశ్నించినట్టు తెలుస్తోంది. ముఖ్యంగా రాజ్ కసిరెడ్డికి చెందిన ఆదాన్ డిస్టిలరీ, డికార్ట్ నుంచి ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ చేసిన కొనుగోళ్లు... రాజ్ కసిరెడ్డితోనూ, ఆయన అనుచరులు చాణక్యరాజ్, అవినాశ్ రెడ్డిలతో ఉన్న సంబంధాలపైనా మిథున్ రెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నించినట్టు తెలుస్తోంది. వారితో ఆర్థిక లావాదేవీలపైనా కూపీ లాగే ప్రయత్నం చేశారు. అయితే మిథున్ రెడ్డి కొన్ని ప్రశ్నలకే సమాధానం చెప్పినట్టు సమాచారం. విచారణ అనంతరం మిథున్ రెడ్డి నుంచి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసి, దానిపై ఆయన సంతకాన్ని తీసుకున్నారు. కోర్టు ఆదేశాల మేరకు మిథున్ రెడ్డిని న్యాయవాది సమక్షంలో విచారించారు.

# ఇంతకీ రాజ్ కసిరెడ్డి ఎక్కడ...?

- మొదటి పేజీ తరువాయి

లభించకుండా ఉండేందుకు నిరంతరం ప్రాంతాలు మారుస్తూ ఇక్కడే రహస్య ప్రదేశంలో తలదాచుకున్నారని పోలీసులు భావిస్తున్నట్టు తెలుస్తోంది. సిట్ దర్యాప్తు ముమ్మరం.. సోదాలు, పత్రాల స్వాధీనం మరోవైపు సిట్ అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. కసిరెడ్డి కోసం హైదరాబాద్‌లోని 15 ప్రాంతాల్లో ఆయన బంధువులు, స్నేహితుల ఇళ్లతో పాటు, ఆయన పెట్టుబడులు పెట్టినట్లు భావిస్తున్న అరిటా హాస్పిటల్స్, ఈడీ క్రియేషన్స్ వంటి సంస్థలపై దాడులు నిర్వహించారు. 2019 నుంచి 2024 మధ్య జరిగిన లావాదేవీలకు సంబంధించిన కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. విజయసాయి రెడ్డి ప్రస్తావించిన నలుగురు వ్యక్తులతో పాటు, ఆయా సంస్థల డైరెక్టర్లకు సోమవారం నుంచి నోటీసులు జారీ చేసి, పెట్టుబడుల మూలాలపై విచారించాలని సిట్ భావిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కసిరెడ్డి ఆడియో సందేశం ఎక్కడి నుంచి వచ్చిందనే దానిపై కూడా సిట్ ఆరా తీస్తోంది.

# వ్యభిచారం కేసు పెడతానని కృష్ణవేణిని సీఐ బెదిరించారు

**పెన్ పవర్ డెస్క్:** భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మంత్రి నారా లోకేశ్ లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ పాలేటి కృష్ణవేణి ప్రస్తుతం గుంటూరు జిల్లా జైల్లో రిమాండ్ లో ఉన్న సంగతి తెలిసిందే. జైల్లో ఉన్న కృష్ణవేణిని ములాఖత్ ద్వారా వైసీపీ నేతలు అంబటి రాంబాబు, దొంతిరెడ్డి వేమారెడ్డి, పార్టీ లీగల్ సెల్ ప్రతినిధులు కలిశారు. అనంతరం మీడియాతో అంబటి రాంబాబు మాట్లాడుతూ... పాలేటి కృష్ణవేణి పట్ల దారుణంగా వ్యవహరించిన దాచేపల్లి సీఐ పొన్నూరు భాస్కర్ పై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సాయంత్రం 5 గంటలకు కృష్ణవేణిని హైదరాబాద్ లో అరెస్ట్ చేసి దాచేపల్లికి తీసుకెళ్లారని... మరుసటి రోజు ఉదయం వరకు స్టేషన్ లోనే ఉంచి కనీసం ఆహారం కూడా ఇవ్వలేదని మండిపడ్డారు.
కృష్ణవేణి పట్ల
సీఐ భాస్కర్ అసభ్యకరంగా మాట్లాడారని అంబటి అన్నారు. వైసీపీ నేతల పేర్లు చెప్పమని కృష్ణవేణిని హింసించారని... చెప్పినట్టు వినకపోతే కృష్ణవేణి భర్తపై గంజాయి కేసు పెడతానని బెదిరించారని మండిపడ్డారు. కృష్ణవేణిపై వ్యభిచారం కేసు కూడా పెడతానని భయపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే వ్యభిచారం కేసు పెడతానని బెదిరించడం ఏమిటని ప్రశ్నించారు. సీఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# నిద్ర మోహం బైడెన్... అమెరికా చరిత్రలోనే అత్యంత చెత్త ప్రెసిడెంట్

- మొదటి పేజీ తరువాయి

కారణంగా లక్షలాది మంది నేరస్థులు అమెరికాలోకి ప్రవేశించారని ట్రంప్ ఆరోపించారు. తాజాగా చేసిన వ్యాఖ్యలలో, ట్రంప్ బైడెన్‌నుద్దేశించి ఘాటు పదజాలం ఉపయోగించారు. "అమెరికా చరిత్రలోనే అత్యంత చెత్త అధ్యక్షుడైన జో బైడెన్, ప్రపంచవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది నేరస్థులను మన దేశంలోకి అనుమతించారు" అని పేర్కొన్నారు. ప్రమాదకరమైన, అనాలోచిత 'బహిరంగ సరిహద్దు' (Open Border) విధానం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని ఆయన విమర్శించారు. దేశంలోకి వచ్చిన వారిలో చాలామంది హంతకులు, మాదకద్రవ్యాల వ్యాపారులు ఉన్నారని, ప్రపంచంలోని అనేక జైళ్లు, మానసిక వైద్యశాలల నుంచి విడుదలైన వ్యక్తులు కూడా ఉన్నారని ట్రంప్ ఆరోపించారు. "ఈ హంతకులు, దుండగులను ఇక్కడి నుంచి పంపించివేయడం నా పని. దానికోసమే నన్ను ప్రజలు ఎన్నుకున్నారు... ఇలా చేయక తప్పడంలేదు, నన్ను క్షమించండి" అని ట్రంప్ స్పష్టం చేశారు. తన మద్దతుదారులను ఉద్దేశిస్తూ, 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్' (MAGA) నినాదాన్ని కూడా ట్రంప్ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు

# ఆఫ్ఘనిస్థాన్ లో భూకంపం... భారత్, పాక్ లోనూ ప్రకంపనలు

- మొదటి పేజీ తరువాయి

నష్టం జరిగినట్లు తక్షణ సమాచారం లేదు. ఇదే సమయంలో పాకిస్థాన్‌లోనూ భూమి కంపించింది. భారత జాతీయ భూకంప అధ్యయన కేంద్రం (National Center for Seismology – NCS) వెల్లడించిన వివరాల ప్రకారం, శనివారం మధ్యాహ్నం 12:17 గంటలకు (భారత కాలమానం ప్రకారం) ఆఫ్ఘనిస్థాన్‌లో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.8గా నమోదైంది. ఈ భూకంపం కారణంగా ఉత్తర భారతదేశంలోని ఢిల్లీ-ఎన్‌సీఆర్, జమ్మూకశ్మీర్ వంటి ప్రాంతాల్లో భూమి కొద్దిసేపు కంపించింది. శ్రీనగర్‌లోని ఒక కార్యాలయంలో పనిచేస్తున్న వ్యక్తి మాట్లాడుతూ, "నేను కూర్చున్న కుర్చీ కదలడంతో భూమి కంపించినట్లు గ్రహించాను" అని తెలిపారు. ప్రకంపనలతో కొద్దిసేపు ఆందోళన నెలకొన్నప్పటికీ, భారత్‌లో ఇప్పటివరకు ఎలాంటి నష్టం జరిగినట్లు వార్తలు రాలేదని, పరిస్థితిని అధికారులు పర్యవేక్షిస్తున్నారని తెలిసింది. కాగా, పాకిస్థాన్‌లో కూడా భూ ప్రకంపనలు సంభవించాయి. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 11:47 గంటలకు 5.9 తీవ్రతతో భూకంపం వచ్చినట్లు పాకిస్థాన్ నేషనల్ సీస్మిక్ మానిటరింగ్ సెంటర్ (%చీవీజ%) పేర్కొంది. దీని భూకంప కేంద్రం ఆఫ్ఘనిస్థాన్-తజికిస్థాన్ సరిహద్దు ప్రాంతంలో, భూమికి 94 కిలోమీటర్ల లోతున ఉన్నట్లు గుర్తించారు. పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్, లాహోర్, రావల్పిండి,
పెషావర్ నగరాలతో పాటు ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా రాష్ట్రంలోని లోయర్ దిర్, బజౌర్, మలకంద్, నౌషెరా, దిర్ బాల, షబ్కదర్, మొహమండ్ వంటి పలు ప్రాంతాల్లో భూమి తీవ్రంగా కంపించింది. దీంతో ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. అయితే, పాకిస్థాన్‌లో కూడా ఇప్పటివరకు ఎలాంటి ఆస్తి లేదా ప్రాణ నష్టం జరిగినట్లు సమాచారం లేదు. పాక్ లోని ఈ ప్రాంతంలో వారం రోజుల వ్యవధిలో భూకంపం రావడం ఇది రెండోసారి. గత శనివారం కూడా పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌తో పాటు ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా, పంజాబ్ ప్రావిన్స్‌లలోని కొన్ని ప్రాంతాల్లో 5.5 తీవ్రతతో భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. పాకిస్థాన్ భూకంపాల ముప్పు ఎక్కువగా ఉన్న ప్రాంతం కాగా, 2005లో సంభవించిన భారీ భూకంపం 74,000 మందికి పైగా ప్రాణాలను బలితీసుకుంది.

# ఏపీ టీడీపీ ఎమ్మెల్యేకు హైదరాబాద్ హైడ్రా షాక్

- మొదటి పేజీ తరువాయి

( ఏప్రిల్ 19 ) కొండాపూర్ లోని సర్వే నంబర్ 79లో ఉన్న ఎమ్మెల్యే ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు. ప్రభుత్వ స్థలం ఆక్రమించి ఫామ్ హౌస్ తో పాటు ఆఫీస్ నిర్మించినట్లు తెలిపారు అధికారులు. సుప్రీం కోర్టులో కేసు పెండింగ్ లో ఉండగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ నిర్మాణాలు చేపట్టారని..సర్వే నెంబర్ 79 లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు అధికారులు. సర్వే నంబర్ 79లో ఉన్న 39 ఎకరాల్లో ఉన్న కమర్షియల్ షెడ్లను కూల్చేశారు హైడ్రా అధికారులు. ఈ క్రమంలో కూల్చివేతలు అడ్డుకునేందుకు ప్రయత్నించారు ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ కుటుంబసభ్యులు. పోలీసు బందోబస్తు మధ్య ఫామ్ హౌస్ కూల్చివేతలు చేపట్టారు అధికారులు. సర్వే నంబర్ 79లో ఎలాంటి నిర్మాణంకు చేపట్టవద్దని బోర్డు ఏర్పాటు చేశారు అధికారులు.

# మజ్లిస్ పార్టీని గెలిపిస్తే వారిని పాతరేస్తాం

- మొదటి పేజీ తరువాయి

అన్నారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. కౌన్సిలర్లకు విప్ జారీ చేస్తామని, విప్ ధిక్కరించిన వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కేటీఆర్ ప్రకటనపై రాజాసింగ్ స్పందించారు. ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తున్నామని ప్రకటించడంతో బీఆర్ఎస్ బండారం బట్టబయలు అయిందని రాజాసింగ్ అన్నారు. ఈ ఎన్నికల్లో మజ్లిస్ పార్టీని గెలిపించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కుట్ర పన్నాయని ఆరోపించారు. ఈ మూడు పార్టీల మధ్య లోపాయికారి ఒప్పందం కుదిరిందని అన్నారు.
కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్పొరేటర్లు మజ్లిస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే వారి రాజకీయ భవిష్యత్తు ఖతమైనట్లే అని రాజాసింగ్ అన్నారు. ఓటింగ్‌లో పాల్గొనకపోవడం అంటే ప్రజాస్వామ్యాన్ని ధిక్కరించినట్లు అవుతుందని ఆయన పేర్కొన్నారు. కార్పొరేటర్లు అంతరాత్మ ప్రబోధానుసారం ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

# కుట్రలు, కుతంత్రాలతో విశాఖ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నారు

- మొదటి పేజీ తరువాయి

. కూటమి నేతలకు గెలిచే బలం లేకపోయినా అవిశ్వాస తీర్మానం పెట్టారని... కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి గెలిచారని దుయ్యబట్టారు. విలువలు, విశ్వసనీయత లేని వ్యక్తి చంద్రబాబు అని మండిపడ్డారు. కూటమిని తట్టుకుని నిలబడ్డ వైసీపీ కార్పొరేటర్లకు చేతులెత్తి మొక్కుతున్నామని అన్నారు.

పెన్ పవర్
ప్రకాశం

# డి జె ఆర్ ట్రస్టుకు 50 వేల విరాళం

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 19**



ఒంగోలు నగరం కొప్పోలుకు చెందిన పంది మోసే 50,000 రూపాయలు ఆర్థిక సహాయం డీజేర్ ట్రస్ట్ నిర్వాహకులు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు సతీమణి దామచర్ల నాగ సత్యలతకు అందజేశారు. శనివారం ఒంగోలు ఎమ్మెల్యే జనార్ధన్ నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాగ సత్యలత మాట్లాడుతూ టాలెంట్ టెస్ట్ ద్వారా ఏంపికైన 100 మంది విద్యార్థులకు డీజేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు పూర్తిగా అయ్యే ఖర్చు అంతా ట్రస్ట్ తరపున భరించడం జరుగుతున్నదని తెలిపారు. 50,000 రూపాయలు సహాయంగా అందజేసిన మోషేకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.

# పరిశుభ్రత జీవితంలో భాగం కావాలి

- జిల్లా ఇంచార్జి అధికారి ఎస్ సురేష్ కుమార్
-స్వచ్ఛతలో ఒంగోలు ప్రథమ స్థానానికి కృషి
- ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు
- స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, నగర మేయర్, ఎపి పర్యటకాభివృద్ధి సంస్థ చైర్మన్















**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 19**

పరిశుభ్రత అనేది ఒక రోజుతో వచ్చేది కాదని, అది జీవితంలో భాగం కావాలని జిల్లా ఇంచార్జి అధికారి, మున్సిపల్ పరిపాలన, అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్ సురేష్ కుమార్ పేర్కొన్నారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం ఒంగోలు పివిఆర్ హై స్కూల్ నుండి కొత్త కూరగాయల మార్కెట్ వద్ద గల ఈ వ్యర్థాల సేకరణ కేంద్రం వరకు ఈ వ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్ధతుల్లో రీ సైక్లింగ్ చేయడం అనే నినాదంతో నిర్వహించిన ర్యాలీనీ జిల్లా ఇంచార్జి అధికారి, మునిసిపల్ పరిపాలన, అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్ సురేష్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ లో జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ రావు, నగర మేయర్ గంగాడ సుజాత, ఎపి పర్యటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డా నూకసాని బాలాజీ, అధికారులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, వివిధ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కొత్త కూరగాయల మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన ఈ వ్యర్థాల సేకరణ కేంద్రం ను ప్రారంభించి మొక్కలను నాటారు. తదుపరి షాదీఖానాలో ఈ వ్యర్థాల నిర్వహణ పై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి అధికారి, మునిసిపల్ పరిపాలన, అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్ సురేష్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ, స్వచ్ఛత కార్యక్రమంలో 15వ స్థానంలో వున్న ఒంగోలు కార్పొరేషన్ ను మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సురేష్ కుమార్ పేర్కొన్నారు. 2014 లో అక్టోబర్ 2న ప్రధాన మంత్రి గారు స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమాన్ని ప్రారంభించినప్పుడు, ప్రజల భాగస్వామ్యంతో పాటు ప్రతి ఒక్కరూ స్వచ్ఛ కార్యక్రమాల్లో పాలుపంచుకున్నప్పుడే ఈ కార్యక్రమం విజయవంత అవుతుందని చెప్పడం జరిగిదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు స్వచ్ఛ ఆంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ను తీసుకొచ్చినప్పుడు 10 సూత్రాలలో స్వచ్ఛత అనే అంశాన్ని 9వ సూత్రంగా నిర్ణయించడం జరిగిందన్నారు. అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా మూడవ శనివారం ఒక్కొక్క నెల ఒక్కొక్క థీమ్ తో స్వర్ణ ఆంధ్ర %--% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. నేడు ఎలక్ట్రానిక్స్ వినియోగం రోజు రోజుకు పెరుగుతున్న తరుణంలో ఈ వేస్ట్ అనేది పెద్ద సమస్యగా మారుచున్నదన్నారు. నిరుపయోగంగా వున్న ఈ వ్యర్థాలను సురక్షితంగా రీ సైక్లింగ్ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం జరుగుచున్నదన్నారు. చెత్తను చెత్తగానే పడవేస్తే అది వాసన వచ్చి రోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు. కాని ఆ చెత్తను సక్రమంగా సురక్షితంగా ప్రాసెస్ చేస్తే ఆ చెత్త నుండి మనం సంపదను రాబట్టవచ్చన్నారు. వంద శాతం డోరు టు డోరు చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా సేకరించినప్పుడే అది సాధ్యమౌతుందన్నారు. నేడు ఇండోర్ నగరంలో వంద శాతం డోరు టు డోరు చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా సేకరించడం జరుగుచున్నదన్నారు. గత 5 సంవత్సరాల నుండి ఇండోర్ నగరం స్వచ్ఛ కార్యక్రమంలో మొదటి స్థానంలో నిలుస్తున్నదన్నారు.ఒంగోలు నగరం కూడా ఇండోర్ నగరం మాదిరిగా మొదటి స్థానంలో నిలిచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. నేడు రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీల్లో ప్రజలకు త్రాగు నీటికి ఇబ్బంది లేకుండా, సానిటేషన్ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టేలా 10 వేల కోట్ల రూపాయలు ఖర్చుచేసేలా ప్రణాళికలు రూపొందించడం జరిగిందని, అందులో భాగంగా ఒంగోలు నగరానికి 410 కోట్ల రూపాయలు నిధులు కేటాయించినట్లు ఆయన తెలిపారు. స్వచ్ఛత కార్యక్రమంలో 15వ స్థానంలో వున్న ఒంగోలు కార్పొరేషన్ ను మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలన్నారు. జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రతి నెలా మూడవ శనివారం ఒక్కొక్క నెల ఒక్కొక్క థీమ్ తో స్వర్ణ ఆంధ్ర %--% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుచున్నదన్నారు. అందులో బాగంగా ఈ నెల ఈ-వేస్ట్ చెక్ అనే అంశంతో కార్యక్రమాన్ని నిర్వహించుకొంటు ర్యాలీ ను, ఈ వేస్ట్ నిర్వహణ పై అవగాహన కార్యక్రమాన్ని ., అన్ని శాఖల జిల్లా అధికారులకు కాలుష్య నియంత్రణ మండలి వారి ద్వారా ఈ వేస్ట్ నిర్వహణ పై అవగాహన సమావేశాన్ని కూడా జరుపుకోవడం జరిగిందన్నారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా ఈ వేస్ట్ పెరుగుచున్నదన్నారు. గ్లోబల్ ఈ వేస్ట్ మానిటర్ అనే సంస్థ 2024 లో సర్వే చేయడం జరిగిందని, ఈ సర్వే ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 65 మిలియన్ కేజీల ఈ వ్యర్థాలు వస్తున్నట్లు తెలపడం జరిగిదన్నారు. అందులో 20 శాతం మాత్రమే సురక్షిత పద్ధతిల్లో రీ సైక్లింగ్ చేయడం జరుగుచున్నదన్నారు. మనదేశంలో కూడా ఈ వ్యర్థాల నిర్వహణ అనేది మనందరి ముందు ఉన్న పెద్ద సవాల్ అని కలెక్టర్ అన్నారు. ఈ సమస్యను సురక్షితంగా నిర్వహణ చేయాలన్న లక్ష్యంతో ఒంగోలు నగరంలోని త్రిబుల్ ఆర్ సెంటర్లను ఈ వ్యర్థాల సేకరణ కేంద్రాలుగా ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 10 వేల జనాభా పైబడి వున్న గ్రామపంచాయతీ ల్లో కూడా ఈ వ్యర్థాల సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. అందులో భాగంగా ఈ వ్యర్థాల నిర్వహణ పై మెప్మా సిబ్బందికి కూడా శిక్షణ ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ వ్యర్థాలను సరిగా, సురక్షితంగా రీసైక్లింగ్ చేయకపోతే వాతావరణం కలుషితం కావడంతో పాటు ప్రజల ఆరోగ్యానికి హానికరం కలిగే అవకాశం ఉందన్నారు. మన ఒంగోలు కార్పోరేషన్ స్వచ్ఛ కార్యక్రమంలో 15 స్థానంలో వుందని, దాన్ని మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పిలుపు నిచ్చారు.

ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ.. స్వచ్ఛ కార్యక్రమంలో ఒంగోలు కార్పోరేషన్ ను మొదటి స్థానంలో నిలిపేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. మన పరిసరాలు, మన ఊరు పరిశుభంగా ఉండాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా 3వ శనివారం స్వర్ణ ఆంధ్ర %--% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుచున్నదన్నారు. మన ఇల్లు, మన వీధి, మన ఊరు, మన జిల్లా, మన రాష్ట్రం పరిశుభ్రంగా ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో స్వర్ణ ఆంధ్ర %--% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. అలాగే నగర ప్రజలు కూడా తమ ఇంటిని ఎలాగైతే శుభ్రంగా ఉంచుకుంటామో, అలాగే మన పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉండేలా తమవంతు భాధ్యతతో ముందుకు రావాలన్నారు. చెత్త తో పాటు ఈ వ్యర్థాల పై ప్రజల్లో మార్పు, అవగాహన వచ్చినప్పుడు సాధ్యమౌతుందన్నారు. ఒంగోలు కార్పోరేషన్ పరిధిలో డ్రైనేజి వ్యవస్థ కూడా మెరుగు పడాల్సిన అవసరం ఉందన్నారు. నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ, ప్రపంచీకరణలో భాగంగా రోజు రోజుకు ఎలక్ట్రానిక్స్ వస్తువుల వినియోగం పెరుగుచున్న తరుణంలో, ఆ వస్తువులు పాడైపోయినప్పుడు వాటిని ఇంట్లోనే నిల్వ చేసుకోకుండా ఎప్పటికప్పుడు సురక్షితంగా రీ సైక్లింగ్ చేయాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని, ప్రజలు ఈ విషయాలపై అవగాన కల్పించుకొని ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. నేడు ఒంగోలు కార్పోరేషన్ పరిధిలో రోజుకు సుమారు వెయ్యి టన్నుల చెత్త రావడం జరుగుచున్నదని, ప్రజలు కూడా తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా వేరుచేసి మునిసిపల్ సిబ్బందికి అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఎపి పర్యటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డా నూకసాని బాలాజీ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిశుభ్రమైన రాష్ట్రంగా తీర్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంచి ఆలోచనతో నెలకొక థీమ్ తో ప్రతి నెలా 3వ శనివారం స్వర్ణ ఆంధ్ర %--% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుచున్నదన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యం ఉన్నపుడే అవి విజయవంత మౌతాయన్నారు. ప్రతి ఒక్కరూ స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు.

ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, డివిజన్ కార్పొరేటర్ బేతంశెట్టి శైలజ, ఒంగోలు మునిసిపల్ కమిషనర్ డాక్టర్ కోడూరి వెంకటేశ్వర రావు, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డిఆర్డీఏ, మెప్మా పిడీలు నారాయణ, శ్రీహరి, వ్యవసాయ శాఖ జేడి శ్రీనివాస రావు, పశు సంవర్ధక శాఖ జేడి డా బేబీ రాణి, డిటిసి ఆర్. సుశీల, డిస్ట్రిక్ట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ అంజల, ఐసిడిఎస్ పిడి హేన సుజన, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పీఎం సూర్య ఘర్ పై పురోగతి సాధించాలి

- జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఏప్రిల్ 19**



జిల్లాలో పీఎం సూర్య ఘర్ అమలును వేగవంతం చేయాలని, రోజువారిగా పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశమై జిల్లాలో పీ.ఎం. సూర్య ఘర్ పథకం అమలు పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పీఎం సూర్య ఘర్ పథకం కింద ఇప్పటివరకు 78,766 దరఖాస్తులు రాగా, అందులో 1115 దరఖాస్తులు గ్రౌండింగ్ చేయగా, 736 మందికి సబ్సిడీ జమ కావడం జరిగిందన్నారు. నియోజక వర్గానికి 10 వేల లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగిందని, అందుకనుగుణంగా మండలాల వారీగా, గ్రామాల వారీగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. జిల్లాలో తూర్పు నాయుడుపాలెం, శంఖవరం, నాగంబొట్లపాలెం, సింగరాయకొండ, బేస్తవారిపేట గ్రామాలను ప్రత్యేక గ్రామాలుగా ఎంపిక చేసి 5 గ్రామాలలో సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు చేపట్టిన చర్యలు, సాధించిన పురోగతిపై ఈ సందర్భంగా కలెక్టర్ సమీక్షించారు. ఎక్కడైనా సబ్సిడీ రిలీజ్ చేయడంలో సమస్యలు ఉంటే వెంటనే ఎల్డిఎం దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్, అధికారులకు సూచించారు. క్షేత్ర స్థాయిలో అన్ని వర్గాల ప్రజలను, ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేసి అన్ని గ్రామాల్లోనూ సౌర విద్యుత్ వినియోగం పెరిగేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. సౌర విద్యుత్ వినియోగం వలన కలిగే ప్రయోజనాలను, ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీని ప్రజలకు వివరించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. వెండర్స్ వారిగా రిపోర్ట్ అందించాలని, వెండర్స్ అందరూ వారికి కేటాయించిన లక్ష్యాన్ని తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. ఈ పథకం అమలులో ప్రతిరోజు పురోగతి రావాలని, రోజువారిగా సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏపిసిపిడిసిఎల్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డిఆర్డిఏ పిడి నారాయణ, ఎల్డిఎం రమేష్, సోలార్ విద్యుత్ ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పశ్చిమ బెంగాల్లో రాష్ట్రపతి పాలన విధించాలి

**- వి. హెచ్.పి డిమాండ్**

కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 19






హిందువుల పై జరుగుతున్న హింసాత్మక ఘటనలను నివారించడంలో విఫలమైన మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని రద్దుచేసి గవర్నర్ పరిపాలన ఏర్పాటుచేయాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు తూనుగుంట మల్లికార్జునరావు డిమాండ్ చేశారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ప్రకాశం భవనం ధర్నాస్థలి వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం కలెక్టరేట్ ఏవో చింతలపూడి శ్రీనివాసరావుకు వి.హెచ్.పి నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సత్సంగ ప్రముఖ్ సోమ సుబ్బారావు, విహెచ్పి జిల్లా కార్యదర్శి ఈమని బలరాం,సాధు శ్రీనివాస గుప్తా, పసుమర్తి వెంకటేశ్వర్లు, వేమూరి చక్రధర పెరుమాళ్ళు, సుంకు రఘు, త్రిపుర భైరవేశ్వరానంద స్వామి, యం. వేంకటేశ్వర్లు, వేంకటేశ్వరరెడ్డి, బోయపాటి రవి, బి విజయరావు, తీగల సత్యవతి, జువ్విగుంట కోటేశ్వరి, దేసు వెంకయ్య, చీమకుర్తి శివప్రసాద్, ధనిశెట్టి రామునాయుడు, ప్రచార ప్రముఖ్ రాధా రమణ గుప్తా జంధ్యం తదితర విశ్వహిందూ పరిషత్ కారాయకర్తలు, హిందూ బంధువులు పాల్గొన్నారు.

# గాలి వాన వల్ల నష్టపోయిన రైతుకు తక్షణ పరిహారం చెల్లించేందుకు చర్యలు

**- శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి**



గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 19

ఇటీవల గిద్దలూరు మండలం బురుజుపల్లె గ్రామంలో కురిసిన గాలి వానలతో అరటి తోట తీవ్రంగా నష్టపోయిన విషయాన్ని తెలుసుకున్న గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి తెలుగుదేశం పార్టీ గిద్దలూరు మండల అధ్యక్షులు మార్తల సుబ్బారెడ్డి గారు, ఎఎంసి వైస్ చైర్మన్ ఓబుళరెడ్డితో కలిసి నష్టపోయిన రైతు షేక్ మాదార్ వలి తోటను సందర్శించారు. రైతు షేక్ మాదార్ వలి మాట్లాడుతూ, తాను అప్పులు చేసి పెట్టుబడి పెట్టిన అరటి తోట గాలి వానల కారణంగా పూర్తిగా దెబ్బతినడంతో సుమారు రూ. 3 లక్షల నష్టం వాటిల్లిందని వాపోయారు. ఈ విషయము పై శాసన సభ్యులు అక్కడికక్కడే సంబంధిత అధికారులను పిలిచి మాట్లాడారు. రైతుకు తక్షణ పంట నష్ట పరిహారం అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదే సమయంలో ఈ విషయంలో జిల్లా కలెక్టర్ తో మాట్లాడి పరిహారం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతులకు కూటమి ప్రభుత్వం పూర్తిగా అండగా నిలుస్తుందని, ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి తాము సిద్ధంగా ఉన్నామని అశోకరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు తహసీల్దార్ ఆంజనేయరెడ్డి ,ఏ డి ఏ బాలాజీ నాయక్ ఎమ్ పి డి ఓ, రమణారెడ్డి , సచివాలయ ఉద్యోగులు, రైతులు పాల్గొన్నారు.

## లక్ష్మీ బాలాజీ మైన్స్ అండ్ మినరల్స్ నూతన వాహనాల పూజా కార్యక్రమంలో పాల్గొన్న దారపనేని

పామూరు, పెన్ పవర్, ఏప్రిల్19.

మండలంలోని లక్ష్మీ బాలాజీ మైన్స్ అండ్ మినరల్స్ నూతన వాహనాల పూజా కార్యక్రమం మాలకొండలో వెలసి ఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శనివారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని లక్ష్మీ బాలాజీ మైన్స్ అండ్ మినరల్స్ వడ్లమూడి నాగేంద్రబాబు, పువ్వాడి రాంబాబులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ లక్ష్మీ బాలాజీ మైన్స్ అండ్ మినరల్స్ అధినేతల వ్యాపార అభివృద్ధి దిగ్విజయంగా కొనసాగాలని ఆకాంక్షించారు. వారితోపాటు కాకర్ల బాబురావు, నాదెండ్ల మనీ, వేద పండితులు చిమట కార్తీక్ స్వామి లు ఉన్నారు.



# పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం... ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

## ప్లాస్టిక్ నిషేధానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

## స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల పిలుపు








గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 19

పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం.. ఆరోగ్యాన్ని కాపాడుకుందామని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. శనివారం ఉదయం గిద్దలూరు పట్టణంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి నగర పంచాయతీ అధికారులు నిర్వహించిన అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం మహాత్మా గాంధీ సర్కిల్ లో మానవహారం ఏర్పాటు చేసి అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలంతా సస్యశ్యామలంగా, ఆరోగ్యవంతంగా ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఎంతో తీసుకొచ్చారన్నారు. ప్లాస్టిక్ వస్తువులు మనకి ఎంత ఉపయోగకరంగా ఉంటాయో అవి ఎక్స్పైర్ అయిపోయిన తర్వాత చాలా ప్రమాదకరమన్నారు. ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలని, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయంలో ఇ- వేస్ట్ నివారణకు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఇ-వేస్ట్ సేకరణ చేసి నిల్వ చేసేందుకు ప్రభుత్వం కేటాయించిన ప్రదేశాల్లో వెయ్యాలని సూచించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో పదివేల జనాభా కంటే ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ఈ కార్యకలాపాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా పూర్తి స్థాయిలో ప్లాస్టిక్ నివారించేందుకు అందరూ సహకరిస్తేనే ఈ స్వర్ణాంధ్ర స్వచంద్ర ఉద్యమం విజయవంతం అవుతుందని అన్నారు. ఈఉద్యం స్ఫూర్తి నెరవేరాలంటే ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ వేస్టును ఏక్కడపడితే అక్కడ వేయ వద్దని చెత్త సేకరించే వారికే అందచేయాలన్నారు. కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, కమిషనర్ శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, తహసీల్దార్ ఆంజనేయరెడ్డి, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, పట్టణ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, ప్రజా ప్రతినిధులు, మెప్మా సిబ్బంది, నగర పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# అగ్ని ప్రమాదాల నివారణలో అవగాహన ముఖ్యం

**- జిల్లా అగ్నిమాపక అధికారి కె. శ్రీకాంత్ రెడ్డి**





క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 19

అగ్నిమాపక వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా 6వ రోజు శనివారం ఒంగోలులోని కిమ్స్ హాస్పిటల్ లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు దానిని నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై హాస్పిటల్ సిబ్బందికి జిల్లా అగ్నిమాపక అధికారి కె. శ్రీకాంత్ రెడ్డి వారి సిబ్బంది అవగాహన కల్పించారు. హాస్పిటల్లో ఐసియు లేదా ఇతర విభాగాలలో అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ఇన్ పేషెంట్లను ఏ విధంగా బయటకు తీసుకురావాలి అనే దానిపై డెమో ప్రదర్శించి అగ్నిమాపక అధికారులు హాస్పిటల్స్ సిబ్బందికి అవగాహన కల్పించారు. అదేవిధంగా హాస్పిటల్స్ లో ఉండే జనరేటర్స్ లేదా ఏసీ, ఫ్రిజ్ లు, స్విచ్ బోర్డులు వంటి ఎలక్ట్రికల్ పరికరాలు ఉండే వాటి వద్ద అగ్నిప్రమాదం సంబంధించినప్పుడు ప్రాథమిక దశలోనే అగ్నిప్రమాదాన్ని అరికట్టే ఫైర్ పరికరం ఉపయోగించి ఏ విధంగా అగ్ని ప్రమాదాన్ని నివారించావచ్చునో డెమో ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం హాస్పిటల్స్ సిబ్బందితోపాటు అక్కడ ఉన్న ప్రజలకు అగ్ని ప్రమాద నివారణపై తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రచురించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ హాస్పిటల్ సిఓఓ కె.అంకిరెడ్డి, సహాయ జిల్లా అగ్ని మాపక అధికారి వి. శ్రీనివాసుల రెడ్డి, ఒంగోలు అగ్నిమాపక కేంద్ర సిబ్బంది,కిమ్స్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రోన్ ప్రాడెక్ట్ డవలప్ మెంట్ పై క్విస్ ఎంవోయూ



కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 19

ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల, మేఘాలయా షిల్లాంగ్ లోని నార్త్ ఈస్ట్ సెంటర్ ఫర్ టెక్నాలజీ అండ్ రీచ్ (నెక్టార్) మధ్య డ్రోన్ ప్రాజెక్ట్ డవలప్ మెంట్ పై ఎంవోయూ జరిగినట్లు విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ శ్రీ గాయత్రి తెలియజేశారు. క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో చదివే విద్యార్థులకు డ్రోన్ టెక్నాలజీపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం, కళాశాలలో డ్రోన్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్, డ్రోన్ ప్రాడెక్ట్ డెవలప్ మెంట్ సెంటర్ పెట్టేందుకు నెక్టార్ సహకారం అందించనున్నట్లు చెప్పారు. ఈ మేరకు రెండు సంస్థలు పరస్పరం ఒప్పంద పత్రాలు మార్చుకున్నాయి. ఎంవోయూ సందర్భంగా మాట్లాడిన విద్యాసంస్థల ఛైర్మన్ సూర్య కల్యాణ్ చక్రవర్తి రానున్న రోజుల్లో డ్రోన్ టెక్నాలజీ ఇంకా అభివృద్ధి చెందుతుందని అన్నారు. అందుకోసమే క్విస్ కళాశాలలో డ్రోన్ డవలప్ మెంట్ సెంటర్ ని ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో వివిధ సెంటర్లను వెతుకున్న తరుణంలో నెక్టార్ గురించి తెలిసిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నెక్టార్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ అరుణ్ కుమార్ శర్మ మాట్లాడుతూ.. ఎన్నో కాలేజీలను తమను సంప్రదించామని, కానీ క్విస్ కళాశాల యాజమాన్యం ఎంతో ఆసక్తిగా తమని సంప్రదించిందని అన్నారు. ప్రిమియమ్ కళాశాలల్లో క్విస్ కూడా ఒకటని ఇక్కడికి వచ్చి చూశాక అర్థం అయ్యిందని, రిసర్చ్ కి ఇస్తున్న ప్రాధాన్యత చాలా బాగుందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్విస్ కళాశాల డీపీఎస్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు, సీఎస్ సీడీఈ డీన్, డీపీఎస్ ఆర్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ భార్గవ్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో కళాశాల డీన్ ప్లానింగ్ డాక్టర్ చల్లారామ్, డీన్ డాక్టర్ సత్య మెహర్, డైరెక్టర్లు, డీన్ లు, హెచ్ వోడీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శేషారెడ్డి చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం

# అభినందించిన ఉపాధ్యాయులు

చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 19

చంద్రశేఖరపురం పట్టణమునకు గ్రామీణ ప్రాంత ప్రజలు వివిధ పనుల నిమిత్తం వచ్చిపోయే ప్రజల వేసవి దాహార్తి సమస్య లేకుండా చేయాలనే సంకల్పంతో పామూరు రోడ్ లోని నా సొంత పంచర్ షాప్ దగ్గర చలివేంద్రాన్ని ఏర్పాటు చేశానని కొంగలవీటి శేషారెడ్డి (గాలి మిషన్) తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షేక్ నాయిబ్ రసూల్, జూపల్లి ఆనంద్ బాబు (చిన్ని), హమ్మద్ బాషా పాల్గొని కొంగలవీటి శేషారెడ్డిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు పది సంవత్సరాల నుండి ప్రజల దాహార్తిని తీర్చేందుకు శేషారెడ్డి ఇక్కడ చలివేంద్రాన్ని తన సొంత ఖర్చులతో చలువ పందిరి ఏర్పాటు చేసి చలివేంద్రాన్ని నిర్వహిస్తూ ప్రజల దాహార్తిని తీర్చడానికి తన వంతు ఏర్పాటు చేయటం అభినందనీయమని అన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాంతం నుండి రోడ్డుపై వాహనదారులు, ప్రజలు, పాదచారులకు అందరి దాహార్తి తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారని, చలివేంద్రాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హరి, సోమిశెట్టి



సుబ్రహ్మణ్యం, రావుల సూరి, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# గిద్దలూరు అర్బన్ కాలనీలో కార్డాన్ సెర్చ్

**రికార్డులు లేని 11 టు వీలర్స్ స్వాధీనం**

**అర్బన్ సీఐ సురేష్ రూరల్ సీఐ రామకోటయ్య**







గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 19

గిద్దలూరు పట్టణంలోని అర్బన్ కాలనీ లో శనివారం నాడు గిద్దలూరు అర్బన్ సీఐ కె సురేష్ రూరల్ సీఐ రామకోటయ్య ల ఆధ్వర్యంలో గిద్దలూరు, కోమరోలు, రాచర్ల ఎస్సై లు ,పోలీస్ సిబ్బంది సంయుక్తంగా కార్డాన్ సెర్చ్ నిర్వహించారు. ఇళ్లు ,ఇల్లు క్షుణ్ణంగా పరిశీలించారు . ఈసందర్బంగా సరియైన డాక్యుమెంట్ లేని 11 మోటారు సైకీళ్ల ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కాలనీలో పోలీస్ కవాతు నిర్వహించారు . ఈసందర్బంగా సిఐలు మాటాడుతూ సరైన డాకుమెంట్లు లేని బైక్స్ , మారణాయుధాలు, ఉన్న చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.గంజాయి ఇతరతర మత్తు పదార్ధాలు వినియోగించినా, విక్రయించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కందుకూరులో జరుగు సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలకు తరలిరండి

**అధ్యక్షులు జనిగర్ల నాగరాజు**

గుడ్లూరు, పెన్ పవర్, ఏప్రిల్ 19:



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు సందర్భంగా సీఎం జన్మదిన వేడుకలు ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు కందుకూరు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించబడునని మండల టీడీపీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు శనివారం తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్నీ గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి విజయవంతం చేయాలని జనిగర్ల నాగరాజు కోరారు. అనంతరం అన్నా క్యాంటీన్లో ఉచిత భోజన వసతి కూడా ఏర్పాటు చేయడమైనదని తెలిపారు.

# భావితరాల ఆరోగ్యమే స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్

# విజయవంతంగా సాగిన ఈ-చెక్ కార్యక్రమం

**భారీ అవగాహన ర్యాలీ నిర్వహణ.**
**ఈ-వ్యర్థాల కలెక్షన్ సెంటర్ ఏర్పాటు.**
**స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించిన ఎస్.ఐ**










**గుడ్లూరు, పెన్ పవర్, ఏప్రిల్ 19:**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమ లక్ష్యం భావితరాల బంగారు భవిష్యత్తుతో పాటు ఆరోగ్యకర భారత్ అని ఎంపీడీఓ వై.వెంకటేశ్వరరావు అన్నారు. ప్రతి మూడో శనివారం ఆంధ్రప్రదేశ్ లో ఏపీ స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ్ దివాస్ కార్యక్రమాన్ని ప్రభుత్వాన్ని నిర్మహిస్తున్న సంగతి అందరకీ తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెల ఈ - చెక్ థీమ్ ను ఎంపిక చేశారు. దీని అవగాహణపై మండల స్థాయి అధికారులు, వివిధ శాఖల సిబ్బంది కలసి మండల కేంద్రంలో శనివారం ప్లెక్సీలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ప్రభుత్వ భవనాల సముదాయ ప్రాంగణం నుండీ హైస్కూలు మీదుగా బస్టాండ్ కూడలి వరకు కొనసాగింది. అక్కడ అందరూ మానవహారంగా ఏర్పడగా, స్థానిక ఎస్సై వి.వెంకట్రావు వారితో స్వర్ణ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఈ-వ్యర్థాల కలెక్షన్ సెంటర్ ను ప్రారంభించి, నిరూపయోగంగా ఉన్న వివిధ ఎలక్ట్రానిక్ వస్తువులను ఈ-వ్యర్థాల కలెక్షన్ సెంటర్ నందు ఉంచారు. ఈ సంధర్భంగా ఎంపీడీఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించుకుంటున్నామని, ప్రతి నెల మూడో శనివారం క్రమం తప్పకుండా ఒక్కొక్క థీమ్ తో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల ఇ-చెక్ అనే థీమ్తో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించాలని సూచించారన్నారు. షాపులు, ఇళ్లలో ఉన్న ఎలక్ట్రానిక్ వేస్ట్ ను పూర్తిగా సేకరించాలని సూచించారు. పాడైన ఎలెక్ట్రానిక్ వస్తువులను రీసైక్లింగ్ చేసేందుకు ఈ-చెక్ కార్యక్రమాన్ని ఉపయోగించనున్నారన్నారు. ఉదాహరణకు మొబైల్స్, టీవీలు, లాప్ టాప్స్ వంటి వస్తువులు రీసైక్లింగ్ చేయనున్నారని తెలిపారు. ఎస్సై వి.వెంకట్రావు మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్' కార్యక్రమం పట్టణాలు, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే ప్రయత్నమని ఆయన అన్నారు. ప్లాస్టిక్ రహిత జీవనశైలిని అవలంబించాలని పిలుపునిచ్చారు. ప్రజలు మరియు అధికారుల సమిష్టి కృషితో స్వచ్ఛాంధ్ర సాధ్యమని, ప్లాస్టిక్ వల్ల కలిగే ముప్పును ప్రజలు గ్రహించాల్సిన సమయం ఆసన్నమైందని ఎస్సై అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జీ.స్వర్ణ, ఎం.ఏ.ఓ రవి కుమార్, ఏపిఓ చినబాబు, ఎంఇఓ ఎం.గోవర్ధన్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రామ్ మోహన్, అంగన్వాడీ సూపర్వైజర్లు కె.కామేశ్వరి, నాగలక్ష్మి, టీడీపీ నాయకులు చిత్తారు మల్లికార్జున, మండల బీజేపీ నాయకులు ఇన్నమూరి ప్రమీల సుధాకర్, సెక్రటరీ నరేష్, అంగన్వాడీ, డ్వాక్రా, రెవిన్యూ, వ్యవసాయ, ఎంపీడీఓ కార్యాలయాల సిబ్బంది మరియు పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పొదిలి ఏఎంసీ చైర్మన్ ఇమాంస ను అభినందించిన వెంకటరెడ్డి



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 19**

పొదిలి మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన మాజీ ఎంపీటీసీ, తెలుగుదేశం నాయకులు డాక్టర్ సయ్యద్ ఇమాంస ను స్థానిక ప్రముఖ ఆర్ఎంపి వైద్యులు, జిల్లా ఆర్ఎంపి వైద్యుల సంఘం నాయకులు డాక్టర్ ఎర్రం వెంకటరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు శనివారం నాడు ఇమాంసాను కలసి శాలువా, పూలదండతో సత్కరించి, తన శుభాకాంక్షలు తెలియజేశారు డాక్టర్ ఇమాంస భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని డాక్టర్ వెంకటరెడ్డి ఆకాంక్షించారు.

## ఈస్టర్ శుభాకాంక్షలు - మాగుంట



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 19**

సర్వ మానవాళి పాపం కోసం లోకరక్షకుడు క్రీస్తు గుడ్ ఫ్రైడే రోజున శిలువపై మరణించి మూడవ రోజు ఆదివారం నాడు తిరిగి ప్రాణము వచ్చి సమాది నుండి లేచిన రోజునే ఈస్టర్ పండుగను ప్రపంచ ప్రజలు జరుపుకొంటారు. ఈస్టర్ పండుగ క్రీస్తు జీవితాన్ని, శిలువపై ఆయన మరణాన్ని, సమాధి నుండి పునరుస్థానం చెందడాన్ని జ్ఞాపకం చేసుకొనే అతి ముఖ్యమైన రోజు. క్రీస్తు త్యాగాన్ని స్మరించుకొంటూ, బోధనలను అనుసరించుచూ చర్చి సేవలు చేయడం - ఈస్టర్ ప్రకటన పటించడం - పాత నిబంధన చదవటం - కీర్తనలు పాడడం మరియు ఈస్టర్ శుభాకాంక్షలు తెలపడంతో ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరుచూ ప్రకాశం జిల్లా క్రైస్తవ సోదర-సోదరీమణులకు, ప్రజలకు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసుల రెడ్డి ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.


## పొదిలిలో మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రాల ఏర్పాటు




**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 19**

పొదిలిలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు జరిగింది పట్టణంలోని విశ్వనాధపురం సెంటర్, పాత బస్టాండు సమీపంలోని భవాని ఎరువుల షాపు ప్రాంతం తో పాటు చిన్న బస్టాండ్ సెంటర్ లో చలివేంద్రాలను శనివారం నాడు ప్రారంభించారు ఈ సందర్భంగా మానవతా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ దాతల సహకారంతో వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సమాజాభివృద్ధి కార్యక్రమాలను తమ శక్తి మేరకు నిర్వహిస్తున్నామని వారు చెప్పారు సమాజంలోని దాతలు, దయార్థ హృదయలు తాము చేస్తున్న సేవా కార్యక్రమాలకు చేయూత అందించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులుమువ్వల పార్థసారథి, కాటూరి వెంకటనారాయణ బాబు, కే ఎల్లమందరెడ్డి, శ్రావణి వెంకటేశ్వర్లు, సామంతపూడి నాగేశ్వరరావు, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, సోమిశెట్టి చిరంజీవి, కె వెంకటసుబ్బారెడ్డి, షేక్ సైదా, వినోద్, కే సుబ్రహ్మణ్యం, జి చెన్నారెడ్డి, కట్టా సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఐటి ఉద్యోగుల ముఖాముఖి లో పాల్గొన్న యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్





**ఆర్ సి ఇంచార్జ్ యర్రగొండపాలెం పెనపవర్ ఏప్రిల్19**

హైదరాబాద్ లోని కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు లో వైయస్సార్సీపీ ఐటీ వింగ్ ఆధ్వర్యంలో యర్రగొండపాలెం,త్రిపురాంతకం మండలాలాలకు చెందిన ఐటి ఉద్యోగులతో ముఖాముఖి కార్యక్రమంలో యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈకార్యక్రమనికి త్రిపురాంతకం మండలానికి చెందిన 200 మంది ఐటి ఉద్యోగులు హాజరయ్యారు..ప్రభుత్వ వ్యతిరేక విధానాలను విస్తృతంగా ఏవిధంగా ముందుకు తీసుకెల్లాలి అనే అంశంతో పాటు,యర్రగొండపాలెం నియోజకవర్గ గ్రామాల్లో సౌకర్యాల కోసం ప్రభుత్వాన్ని ఎలా నిలదీయాలో, యర్రగొండపాలెం అభివృద్ధి కి ఏ విధంగా భాగ్యస్వామ్యులు కావాలో అనే పలు అంశాలపై సుదీర్ఘంగా ఐటీ ఉద్యోగులతో కలిసి చర్చించారు. పేదవాడికి 99 రూపాయలకే క్వార్టెట్ మధ్యాన్ని అందిస్తున్న ప్రభుత్వం పెత్తం దార్లకు మాత్రం 99 పైసలకే ఎకరం భూమిని కట్టపెడుతుందనే అంశాలపై యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ చర్చించారు. ఈకార్యక్రమంలో వైసీపీ జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షుడు దొండేటి నాగేశ్వర్ రెడ్డి,యర్రగొండపాలెం నియోజక వర్గం ఐటీ విభాగం అధ్యక్షులు దుద్యాల రామ క్రిష్ణా రెడ్డి, ఐటి ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఈస్టర్ శుభాకాంక్షలు ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 19**


సర్వ మానవాళి పాపం కోసం లోకరక్షకుడు క్రీస్తు గుడ్ ఫ్రైడే నాడు శిలువపై మరణించి మూడవ రోజు ఆదివారం నాడు తిరిగి ప్రాణము వచ్చి సమాది నుండి లేచిన రోజునే ఈస్టర్ పండుగను ప్రపంచం జరుపుకొంతుందని. ఈస్టర్ పండుగ క్రీస్తు జీవితాన్ని, శిలువపై ఆయన మరణాన్ని, సమాధి నుండి పునరుస్థానం చెందడాన్ని జ్ఞాపకం చేసుకొనే అతి ముఖ్యమైన దినమని. క్రీస్తు త్యాగాన్ని స్మరించుకొంటూ, బోధనలను అనుసరింస్తూ చర్చి సేవలు చేయడం - ఈస్టర్ ప్రకటన పటించడం - పాత నిబంధన చదవటం - కీర్తనలు పాడడం, ఈస్టర్ శుభాకాంక్షలు తెలపడంతో ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరుచూ నియోజకవర్గ క్రైస్తవ సోదర-సోదరీమణులకు, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోకరెడ్డి ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## భావితరాల భవిష్యత్తు సీఎం చంద్రబాబు నాయుడే

### సీఎంకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యారవ రామదేవి, శ్రీనివాసులు

**పామూరు, పెన్ పవర్ ఏప్రిల్ 19**

తెలుగుజాతి ప్రపంచంలోనే నెంబర్ వన్ గా, ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలవాలనే సంకల్పంతో స్వర్ణాంధ్ర విజన్ 2047 సాధన కోసం, పీ4 విధానంతో సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గించి పేదరిక నిర్మూలన చేయాలనే సంకల్పంతో పాటు రాష్ట్ర సమగ్రాభివృద్దే ధ్యేయంగా అలుపెరగని కృషి చేస్తున్న నిత్య కృషివలుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమాదేవి, శ్రీనివాసులు అన్నారు. నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన సందర్భంగా ఆయన కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## అమ్మవారిపాలెంలో పౌష్టికాహార పక్షోత్సవ కార్యక్రమం

### సూచనలు చేసిన సూపర్వైజర్ కామేశ్వరి




**గుడ్లూరు, పెన్ పవర్, ఏప్రిల్ 19**

మండలంలోని గుడ్లూరు-2 సెక్టార్ లోనీ అమ్మవారిపాలెం గ్రామంలోనీ అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహార పక్షోత్సవ కార్యక్రమం సూపర్వైజర్ కె.కామేశ్వరి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భవతులుకు, బాలింతలకు, తల్లులకు పౌష్టికాహారం ఎలా తీసుకోవాలో ఆమె తెలియజేశారు. ఆడపిల్లలు చిన్న వయసులో వివాహం చేసుకోకూడదని, 18 సంవత్సరాలు నిండకుండా వివాహం చేసుకోకూడదని చేసుకుంటే బాల్య వివాహాల కింద వస్తుందని, బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల శారీరకంగా మానసికంగా ఇబ్బందులు ఎదురవుతాయని, చిన్న వయసులో గర్భం దాల్చితే పుట్టే పిల్లలు పౌష్టికాహార లోపంతో పుడతారని, పిల్లలు ఎదుగుదలకు కుంటుపడుతుందని తల్లులకు, గర్భవతులకు . బాలింతలకు సూపర్వైజర్ తెలియజేశారు. అమ్మవారిపాలెం గ్రామంలో పౌష్టికాహార లోపంతో ఉన్నటువంటి పిల్లలను ఎత్తు, బరువు కొలిచి పౌష్టికాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించాలని, గుర్తించిన పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, పౌష్టికాహారలోపంతో బాగా ఇబ్బంది పడే పిల్లలను హాస్పిటలకు తీసుకువెళ్లి వైద్యం సలహాలతో మందులు వాడాలని సూచించారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు డేగా శాంతకుమారి, పాపనబోయిన మాధవి, జనిగర్ల స్రవంతి, తాటిపర్తి శాంతమ్మ, గర్భవతులు, తల్లులు, బాలింతలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



37

పొదిలిలో వివాహ కార్యక్రమంలో పాల్గొన్న కందుల

పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 19

పొదిలిలో జరిగిన ఒక వివాహ కార్యక్రమానికి మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి హాజరయ్యారు శు



క్రవారం రాత్రి పొదిలిలో తెలుగుదేశం నాయకులు భూమా శ్రీనివాసరావు కుమారుడి వివాహం జరిగింది. ఆ కార్యక్రమంలో ఎమ్మెల్యే నారాయణరెడ్డి పాల్గొని, వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నారాయణరెడ్డి తో పాటు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్, జిల్లా తెలుగుదేశం మైనారిటీ విభాగపు అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, సామి రాజా తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛ పొదిలికి అందరూ సహకరించాలి

### మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసులు




**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 19**

పొదిలి ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పొదిలి మునిసిపల్ కమిషనర్ పి శ్రీనివాసులు కోరారు శనివారం నాడు స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా పొదిలి పట్టణంలో ఎలక్ట్రికల్ వ్యర్థాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ పరిశుభ్రత వల్ల రోగాలను పారద్రోలేందుకు అవకాశం ఉంటుందన్నారు పరిశుభ్రత, స్వచ్ఛత వల్ల ప్రజలు రోగాల బారిన పడకుండా జీవనం సాగించే వీలు ఉంటుందని కమిషనర్ శ్రీనివాసులు అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతీ రావు, జిల్లా తెలుగుదేశం ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, పట్టణ టిడిపి అధ్యక్షులు ముల్లా కుద్దూస్, కన్వీనర్లు షేక్ అల్లా ప్రకాష్, దార రమేష్, బి సుబ్బయ్య, ప్రసాద్, భాష, సుబ్బారావు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

## మాలకొండ ఆదాయం రూ 8,77,549



**వలేటివారిపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 19**

అయ్యవారి పల్లి పంచాయతీ పరిధిలోని మాలకొండ లో వెలిసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారికి శనివారం భక్తుల నుండి వివిధ రూపాల ద్వారా రూ 8,77,549 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కే వి సాగర్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. అష్టోత్తరం ద్వారా 4,700, కుంకుమార్చన ద్వారా 16,960 వివాహాలు ద్వారా 4,000 , తలనీలాలు 45,250,వాహన పూజలు ద్వారా 3,120 వచ్చింది. 3,205 మంది భక్తులు స్వామివారిని ప్రత్యేక దర్శనం ద్వారా దర్శించుకున్నారు. వారి నుంచి 3,20,500 వచ్చింది. స్థల పురాణ పుస్తకాల అమ్మకం ద్వారా 560, రూములు అద్దెల ద్వారా31,490 కవర్లు అమ్మకం ద్వారా 560, లడ్డు ప్రసాదం ద్వారా 2,03,545 అన్నదాన విరాళాల ద్వారా 2,46,864 ఆదాయం వచ్చింది. ఆలయ అర్చకులు గౌరి శంకర్, నృసింహ చార్యులు స్వామివారిని అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఉపాధ్యాయులకు 24 నుండి రిమ్స్‌లో వైద్య శిబిరం - డి ఈ ఓ వెల్లడి

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 19**

ఉపాధ్యాయుల బదిలీలకు ప్రిఫరెన్షియల్ విభాగం క్రింద స్పెషల్ పాయింట్స్ కోరు ఉపాధ్యాయులు ప్రస్తుత వైద్య ధృవీకరణను పొందేందుకు ఒంగోలు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ (రిమ్స్) నందు ఈనెల 24 నుండి 26 వరకు (3 రోజులు) మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన ఉపాధ్యాయులు పైన తెలిపిన తేదీల్లో మెడికల్ క్యాంపు ను ఉపయోగించుకొని వైద్య ధృవీకరణ పత్రాలు పొందవలసినదిగా జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు.

# నేత్రపురి శ్రీరామ సేవక్ ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ

### రోజు చల్లని త్రాగునీటితో పాటు వారానికి 3రోజులు మజ్జిగ పంపిణీ.

**గుడ్లూరు, పెన్ పవర్, ఏప్రిల్ 19:**

మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నేత్రపురి శ్రీరామ సేవక్ అధ్యక్షతన ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం శనివారం జరిగినది. ఈ కార్యక్రమానికి ఆర్థికంగా చేయూతనిచ్చిన దాత ఒంగోలు వాస్తవ్యులు మాదాల నగేష్, ధర్మపత్ని అనూష ల కుమార్తె ఉర్విజ్ఞ జన్మదినం సందర్భంగా చల్లని మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగినది. ముందుగా నగేష్ కుటుంబ సభ్యులు గొల్ల అచ్యుత్ బస్టాండ్ లో ఉన్న ప్రయాణికులకు మరియు గ్రామస్తులకు మజ్జిగ అందజేసి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నేత్రపురి శ్రీరామ సేవక్ కార్యనిర్వాహకులలో ఒకరైన సుధాకర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి గుడ్లూరులో వారే కాకుండా, పక్క ఊర్లలో వారు కూడా మరింత సహకరిస్తూ ఉన్నందున ఇకపై వారానికి మూడు రోజులు ఈ ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా దాతల సహకారంతో ప్రతిరోజు ఉచిత కూలింగ్ మంచినీటి చలివేంద్రాన్ని కూడా బస్టాండ్ సెంటర్లో ప్రారంభించామని ఈ మంచినీటి సౌకర్యం ప్రతిరోజు అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. మాదాల నగేష్ ఎక్కడో ఒంగోలులో ఉండి కూడా తమ కుమార్తె పుట్టినరోజు సందర్భంగా గుడ్లూరులో ఈ చల్లని మజ్జిగ పంపిణీకి సహకరించినందుకు వారికి



ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలాంటి మంచి కార్యక్రమాలకు సహకరిస్తున్నటువంటి దాతలు అందరికీ సంఘ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేత్రపురి శ్రీరామసేవక్ కార్యనిర్వాహకులు ఇన్నమూరి సుధాకర్, చలువాది శ్రీనివాసులు (ఎయిర్ టెల్ చిన్న), ఇన్నమూరి గరటయ్య, ఆర్యవైశ్య పెద్దలు కొండయ్య శెట్టి, గొల్ల నాగరాజు, పాదర్తి. సుబ్బారావు, ఆర్యవైశ్య యూత్ అచ్యుతమణి, గుర్రం శశి , పాజెర్ల బ్రహ్మయ్య, టైలర్ కొండయ్య, కె.వెంకట్రావు, డాక్టర్



పి.వేణు, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ ఫ్రిజ్ లు బహుకరించిన చెరుకుపల్లి వెంకటరెడ్డి







ఉప్పలపాడు గ్రామానికి చెందిన మండల తెలుగు యువత నాయకులు చెరుకుపల్లి వెంకటరెడ్డి తమ సొంత నిధులైన 30 వేల రూపాయల నిధులతో మండల కేంద్రమైన సియస్ పురం తహసిల్దార్ కార్యాలయమునకు అలాగే సిఎస్పురం సచివాలయం 1 కు, తమ సొంత గ్రామమైన ఉప్పలపాడు సచివాలయానికి ఒక్కొక్కటి చొప్పున మొత్తం మూడు వాటర్ ఫ్రిజ్ లను శనివారం ఆయా కార్యాలయాలకు బహుకరించారు. ఈ సందర్భంగా దాత చెరుకుపల్లి వెంకటరెడ్డిని తహసిల్దార్ మంజునాథ రెడ్డి అలాగే సచివాలయం వన్ పంచాయతీ సెక్రటరీ బ్రహ్మానంద రెడ్డి, ఉప్పలపాడు సచివాలయ ఉద్యోగస్తులు, గ్రామస్తులు వెంకటరెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


## పామూరులో జరుగు సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలకు జయప్రదం చేయండి..

### పువ్వాడి వెంకటేశ్వర్లు

### తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు.

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 19**

తెలుగుదేశం పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ పుట్టినరోజు సందర్భంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి సారథ్యంలో మండలంలోని



**పామూరు, పెన్ పవర్, ఏప్రిల్ 19:**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ పుట్టినరోజు వేడుకలు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు సందర్భంగా జన్మదిన వేడుకలు ఆదివారం ఉదయం పది గంటలకు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో కేక్ కటింగ్ కార్యక్రమం జరుగుతుంది అనంతం మమ్మీ డాడీ సెంటర్ వద్ద మజ్జిగ పంపిణీ, మరియు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ కలదు. కావున తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ, బీజేపీ పార్టీ ,టిడిపి మహిళ నాయకులు అందరూ హాజరై జయప్రదం చేయాలని మండల టీడీపీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు కోరారు.

## మాలకొండను దర్శించుకున్న ఎమ్మెల్యేలు, ఇంటూరి, సోమిరెడ్డి

**వలేటివారిపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 19**

అయ్యవారి పల్లి పంచాయతీ పరిధిలోని మాలకొండ లో వెలిసియున్న మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి శనివారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అధికారులు వారికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామి వారికి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు వారికి అందజేశారు. అనంతరం భక్తులు అందుతున్న వసతులపై అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సాగర్ బాబు తేదేపా పార్టీ నాయకులు కాకుమాని హర్ష, ప్రగడ శ్రీనివాసులు ఇతర నాయకులు పాల్గొన్నారు.







# పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

### శనివారం కొమరోలు నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్

### పాల్గొన్న గ్రామ సచివాలయాల కార్యదర్శులు, సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు

### ప్రజల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ ఆశయం సాధ్యం



**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 19**

పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, కొమరోలు గ్రామ సచివాలయాల కార్యదర్శి ఓ ఆర్ జనార్ధన్ రెడ్డి, ఓ శ్రీనివాసులు పేర్కొన్నారు. ప్రతి నెల మూడో శనివారం రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర ప్రదేశ్ ,స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నది . అందులో భాగంగా ఏప్రిల్ 19 మూడవ శనివారం కొమరోలు గ్రామ సచివాలయాల కార్యదర్శులు, సిబ్బంది, కార్మికులు స్వచ్ఛంద ప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఆ సందర్భంగా గ్రామ సచివాలయాల ప్రాంగణాలతోపాటు పలు వీధులలో పర్యటించి పారిశుధ్య పనులు చేపట్టి, మురుగు నీరు కాలువలు, అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు .ఆ సందర్భంగా గ్రామ సచివాలయ కార్యదర్శులు జనార్ధన్ రెడ్డి, శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజల సహకారంతో స్వచ్ఛంద ప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్ ఆశయం నెరవేరుతుందని, అందువలన ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చాలని కోరారు. చెత్తాచెదారాన్ని ఆరుబయట, మైదానాలలో, రోడ్లమీద, మురికి కాలువలో వేయవద్దని తాము ఇచ్చిన డస్ట్ బిన్లలో నిలువ ఉంచి చెత్త సేకరణ వాహనాలను మాత్రమే వేయాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తడి చెత్త , పొడి చెత్త ,ప్రమాదకర చెత్త లను వేరువేరుగా చేసి చెత్త బండ్లలో వేయాలని వారి కోరారు .ఆ కార్యక్రమంలో గ్రామ సచివాలయాల సిబ్బంది, మండల పరిషత్ కంప్యూటర్ ఆపరేటర్ షాను, పారిశుద్ధ కార్మికులు పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



# తాటి రెడ్డి పల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించిన ఎంపీడీవో మస్తాన్వలి

పశువుల నీటిచోట్ల నిర్మాణాలకు భూమి పూజ చేసిన ఎంపీడీవో

ఆ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని, ప్రభుత్వ విలేజ్ క్లినిక్‌ను, మండల ప్రాథమిక పాఠశాలను సందర్శించి తనిఖీ చేసిన మస్తాన్వలి.









**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 19**

కొమరోలు మండలం తాతిరెడ్డిపల్లె గ్రామంలో అమలు జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను శనివారం కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి సందర్శించి పర్యవేక్షించారు. తాతిరెడ్డిపల్లె గ్రామానికి మంజూరైన పశువుల నీటి తొట్టి నిర్మాణానికి జరిగిన భూమి పూజ కార్యక్రమానికి ఆయన హాజరై భూమి పూజ చేశారు. ఆ సందర్భంగా పశు పోషకులకు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం ఆ గ్రామం లోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి ఆ కేంద్రంలో అమలు జరుగుతున్న టి హెచ్ ఆర్ పంపిణీ కార్యక్రమాన్ని, వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణలో నిర్వహించిన గార్డెన్ ను, బాత్రూంలను పరిశీలించి వివిధ రకాల మొక్కలతో ఏర్పాటు చేసిన గార్డెన్ పాఠశాలకే అందం తెచ్చిపెట్టిందని అంటూ, బాత్రూంలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని కోరారు. పాఠశాల నిర్వహణ, ఆవరణలో రకరకాల చెట్ల పెంపకం, బాత్రూంలో పరిశుభ్రత తదితర వాటిపై ఆయన సంతృప్తి వ్యక్తం చేసి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులను అభినందించారు. ఆ గ్రామంలోని సబ్ సెంటర్ను సందర్శించి రోగులకు అందిస్తున్న సేవలను తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ఆ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్, ఆయా ,మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ,విలేజ్ సబ్ సెంటర్ సి హెచ్ ఓ, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఒంగోలు కమిటీ ఏకగ్రీవం

– అధ్యక్ష, కార్యదర్శులుగా సుధాకర్ రావు, రమేష్ బాబు



**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 19**

ప్రకాశం జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఒంగోలు నగర, రూరల్ నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నగర అధ్యక్షునిగా పోలవరపు సుధాకర్ రావు, కార్యదర్శిగా టి. రమేష్ బాబులు నియమితులైయ్యారు. శనివారం ఒంగోలులోని కొత్త కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న రెడ్ క్రాస్ లో కమిటీ సర్వ సభ్య సమావేశం జరిగినది. నూతన కమిటీని పరిశీలిస్తే...నగర అధ్యక్ష, కార్యదర్శులుగా పాలవరపు సుధాకర్రావు, టి. రమేష్ బాబు, కోశాధికారి సీహెచ్. యోగి రామయ్య, గౌరవ అధ్యక్షునిగా ఏ. రాజా, మీడియా ఇన్చార్జ్ దాసరి సుధాకర్, ఉపాధ్యక్షులుగా ఎం. శ్రీనివాసరావు, హరి నారాయణ, సహాయ కార్యదర్శిగా టి.వి. సుబ్బారావు, కె. వంశీకృష్ణను ఎన్నుకున్నారు. వీరితో పాటు మరో 12 మందిని కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు మేముల మాల కొండయ్య, కార్యదర్శి కె. బాలచంద్రం, సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలు కీలకమైన అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. ప్రధానంగా ఆర్ఎంపి, పిఎంపిలకు ఆగిపోయిన కమ్యూనిటీ పారామెడికల్స్ ట్రైనింగ్ ను తిరిగి ప్రారంభించాలని, ప్రధమ చికిత్స చేయుటకు ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్తగా నియమితులైన నగర కమిటీ కార్యవర్గానికి సభ్యులు అభినందనలు తెలియజేశారు.

# జిల్లా ప్రజలకు ఈస్టర్ శుభాకాంక్షలు

– మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 19**

మానవుల రక్షణ కోసం యేసు క్రీస్తు సిలువపై బలియాగమై, రేపు పునరుత్థానమైన సందర్భంగా ఈస్టర్ పండుగ జరుపుకుంటున్న క్రైస్తవులందరికీ, ప్రకాశం జిల్లా ప్రజలకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తు ఈ ఈస్టర్ పండుగ అని ఈ పండుగ ప్రజలందరి జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, శాంతి సామరస్యాలను తీసుకురావాలని ఆకాంక్షించారు. ఆ యేసు క్రీస్తు ఆశీర్వాదం ఎల్లప్పుడూ రాష్ట్ర ప్రజలపై ఉండాలని కోరారు.



# పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పై అవగాహన

పరిశుభ్రంగా ఉండండి ప్లాస్టిక్ వాడకంపై ఉక్కు పాదం





**పెన్ పవర్, కంభం ఏప్రిల్ 19:**

పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం ఆరోగ్యాన్ని కాపాడుకుందామని స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అధికారులు అవగాహన కల్పించారు. శనివారం కంభం పట్టణంలోని స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎంపీడీవో వీరభద్ర చారి ఈఓఆర్డి విజయలక్ష్మి అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. కంభం బస్టాండ్ లో మానవహారం ఏర్పాటు చేసి అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఈ ఓ ఆర్ డి మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువులు మనకు హాని కలిగిస్తున్నాయని వాటి వినియోగం తగ్గించాలని కోరారు. చెత్తా చెదారంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వారు కోరారు .ఈ వేస్ట్ నివారణకు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఈ వేస్ట్ సేకరణ చేసి నిల్వ చేసేందుకు ప్రభుత్వం కేటాయించిన ప్రదేశాల్లో వేయాలని సూచించారు. ఈ వేస్ట్ ను ఎక్కడపడితే అక్కడ వేయవద్దని ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ చేగిరెడ్డి తులసమ్మ జడ్పిటిసి కొత్తపల్లి జ్యోతి సర్పంచ్ పల్నాటి బోడయ్య ఉపసర్పంచ్ కాసిం ఎంపీడీవో టీ వీరభద్ర చారి ఈ ఓ ఆర్ డి విజయలక్ష్మి పంచాయతీ కార్యదర్శులు రమేష్ రెడ్డి జోషులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 27 న కవనవిజయం సాహిత్య రూపకం ప్రదర్శన

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 19**

చీరాల కళాంజలి వారి ఆధ్వర్యంలో జాతీయ నాటకోత్సవాల ప్రదర్శనలు ఏర్పాటులో భాగంగా కల్పనాకర్త దివంగత డా.నాగభైరవ కోటేశ్వరరావు విరచిత కవనవిజయం సాహిత్య రూపకం 525 వ ప్రదర్శన ఈనెల 27 వతేదీన సాయంత్రం 7 గంటలకు చీరాలలోని కె.జి.యం హైస్కూల్ ఆవరణలో, వాసుదేవ విలాస్ సెంటర్ నందు జరుగుతోందని నిర్వాహకులు నరసం గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ,బత్తుల బ్రహ్మారెడ్డిలు ఒక ప్రకటనలో తెలియజేశారు. డా.నాగభైరవ ఆదినారాయణ నేతృత్వంలో జరిగే ఈ ప్రదర్శనలో ప్రయోక్త గా కళారత్న డా.భూసురపల్లి వెంకటేశ్వర్లు,ప్రబంధకవిగా సిహెచ్ ఏడుకొండలు, భావకవిగా నట్టే ప్రసాద్, అభ్యుదయకవిగా కప్పగంతు జయరామయ్య,దిగంబరకవిగా డా.నూనె అంకమ్మరావు, విప్లవకవిగా ఈదుమూడి ఆంజనేయులు, సినీకవిగా కసుకుర్తి శ్రీనివాసరావు, దళితకవిగా డా.బీరం సుందరరావు, నవలా రచయిత్రిగా ఈదుమూడి జయంతి,స్త్రీవాద కవయిత్రిగా తేళ్ళఅరుణ,ప్రజా కవిగా నూకతోటి శరత్ బాబు, క్లార్క్ సూర్యారావుగా బత్తుల బ్రహ్మారెడ్డి తదితరులు పాత్రధారులు గా ఉంటారని తెలిపారు.

# జేఈఈ మెయిన్స్‌లో శ్రీ సరస్వతి విద్యార్థుల ప్రతిభ

– విద్యార్థులను అభినందించిన కళాశాల యాజమాన్యం






**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 19**

జేఈఈ మెయిన్స్ సెషన్ టూ లో శ్రీ సరస్వతి విద్యాసంస్థల విద్యార్థులు ప్రతిభను చాటారు. కళాశాల విద్యార్థుల ముగ్గురు అత్యధిక పర్సంటేజ్ సాధించి మరోసారి కళాశాల సత్తాను నిరూపించారు.ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో జరిగిన అభినందన సభలో శ్రీ సరస్వతి విద్యా సంస్థలు చైర్మన్ ఏవి రమణారెడ్డి మాట్లాడుతూ జిల్లా విద్యా వ్యవస్థలో సంచలన విజయాలకు ఆల్ ఇండియా స్థాయిలో కేరాఫ్ అడ్రస్ గా సరస్వతి విద్యా సంస్థలు నిలుస్తున్నాయన్నారు. జేఈఈ మెయిన్ (సెషన్-2) 2025 లో యన్. ఇంద్రసేనారెడ్డి 99.21 టాప్ పర్సంటైల్, కె. లోక్ క్రిటి 98.82 పర్సంటైల్,. కె. గుణశేఖర్ రెడ్డి 98.71 పర్సంటైల్ సాధించారన్నారు. జేఈఈ మెయిన్-2025 ఆల్ ఇండియా కేటగిరీ ర్యాంక్‌లు సాధించిన విద్యార్థులలో ఎమ్. రఘునాథ్ మకాని 29, కె. లోక్ క్రిటి 453, వి. మణికంఠ బాబు 1329, యన్. ఇంద్రసేనా రెడ్డి1563, బి. రిత్విక్ 1632, జి. 00 ఏనుష్ రాయ్1870, గుణశేఖర్ రెడ్డి 2698 ర్యాంక్ సాధించారన్నారు.90 పర్సంటైల్ 20 మంది విద్యార్థులు,80 పర్సం టైల్ 54 మంది విద్యార్థులు, 70 పర్సంటైల్ 130 మంది విద్యార్థులు సాధించారన్నారు. ఆల్ ఇండియా స్థాయిలో శ్రీ సరస్వతి విద్యాసంస్థలకు గుర్తింపు తీసుకురావడానికి సహకరించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు,ఈ ఫలితాలు సాధించుటకు కృషిచేసిన సరస్వతీ విద్యాసంస్థల డైరెక్టర్లకు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందికి అభినందనలు తెలియ జేసారు. కార్యక్రమంలో శ్రీ సరస్వతి విద్యాసంస్థల డైరెక్టర్లు ఎ.గణేష్ రెడ్డి,ఎ. గంగా శంకర రెడ్డి, సి.ఇ.ఓ. యన్.వి. సురేష్, డీన్స్, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# డీజేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 25 చలివేంద్రాలు

- ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు, నాగ సత్యలత దంపతులు







**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 19**

జిల్లా కేంద్రమైన ఒంగోలు నగరానికి వివిధ పనులపై వచ్చే ప్రజలకు, స్థానికులకు, కార్మికులకు మండే ఎండల్లో దాహార్తిని తీర్చడానికి డిజేఆర్ ట్రస్ట్ తమ ఔదార్యాన్ని మరోమారు చాటుకుంది. ఒంగోలు నగరంలోని డీజేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 25 ముఖ్య కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. అందులో భాగంగా శనివారం ఒంగోలు నగరంలోని ఆరు చోట్ల శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు, దామచర్ల నాగ సత్యలత దంపతులు, వారి కుటుంబ సభ్యులు ప్రారంభించారు. బికె అపార్ట్మెంట్, కలెక్టర్ కార్యాలయం,కోర్ట్ సెంటర్, కొనిజేడు బస్ స్టాండ్, కర్నూల్ రోడ్డు ఫ్లైఓవర్, గుంటూరు రోడ్డు పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దామచర్ల రత్తమ్మ, దామచర్ల అనీషా లక్ష్మి, టిడిపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఐఐటి జేఈఈ ఫలితాల్లో ఆల్ ఇండియా ర్యాంకులు సాధించిన నక్షత్ర అకాడమీ



**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 19:**

ఉమ్మడి ప్రకాశం జిల్లా విద్యా వ్యవస్థలో సంచలన విజయాలకు ఆల్ ఇండియా స్థాయిలో కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన నక్షత్ర ఐఐటీ జేఈ ఈ అకాడమీ నిలిచిందని డైరెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. శనివారం ప్రకటించిన జేఈఈ మెయిన్స్ 2025 పరీక్ష ఫలితాల్లో సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించి ఆల్ ఇండియా స్థాయిలో ప్రకాశం జిల్లాలోని 99.497,96.57 టాప్ పర్సంటేజ్ తో మరో మారు భారతదేశం స్థాయిలో చరిత్ర సృష్టించిన మా నక్షత్ర ఐఐటి జేఏఈ విద్యార్థులు పి. స్పందన 99.49 శాతం, 924 ర్యాంకు సాధించి జిల్లా మొదటి స్థానం కైవసం చేసుకున్నారు అని తెలిపారు. డి.ఇందు 96.57శాతం 7259 ర్యాంకు, ఏ. మానస 94.62శాతం 11491 ర్యాంకు, కె .ప్రదీప్ 91.40 శాతం 25187 ర్యాంకు, డి.హర్షవర్ధన్ 89.31 శాతం ర్యాంకు 22894, ఎస్ .భరద్వాజ 86.36శాతం ర్యాంకు 29192, ఎన్. పూజిత 84.25 ర్యాంకు 22894, ఎస్ .భరద్వాజ 86.36శాతం ర్యాంకు 29192, ఎన్. పూజిత 84.25 శాతం 30116 ర్యాంకు, కె.శ్రీజ 81.69 శాతం 81.69 ర్యాంకు 33603 వి . ముఖేష్ 81.50 శాతం ర్యాంకు 15677, ఎస్ .మైథిలి 80.30శాతం 102329 ర్యాంకు, జేఈఈ అడ్వాన్సుడు-2025 క్వాలిఫై అయిన విద్యార్థులకు పదిమంది అని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో డైరెక్టర్ పి. శ్రీనివాసులు మాట్లాడుతూ ఆల్ ఇండియా స్థాయిలో నక్షత్ర ఐఐటీ జేఈఈ అకాడమీ విద్యా సంవత్సరం గుర్తింపు తీసుకురావడానికి సహకరించిన మా విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు శ్రేయోభిలాషులకు ఈ ఫలితాల సాధించుటకు కృషి చేసిన మా అధ్యాపకులు, అధ్యాపకేత్ర సిబ్బందికి అభినందనలు తెలియజేస్తూ మాకు అన్నివేళలా సహకరిస్తున్న ఆత్మీయులైన మా కళాశాల యాజమాన్యం యాజమాన్యం కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నక్షత్ర ఐఐటి జేఈఈ అకాడమీ డైరెక్టర్ సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి భాద్యత

**పొన్నలూరు పెన్ పవర్ ఏప్రిల్ 19.**

స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా చెరుకూరు గ్రామపంచాయతీ కార్యాలయం నందు న సర్పంచ్ కాలే అయ్యన్న అధ్యక్షతన చెత్తపై ప్రత్యేక గ్రామసభను నిర్వహించెను. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలో పనికిరాని చెత్త సెంటర్ ను ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ బి సుజాత మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి భాద్యత అని అన్నారు. ఈ చెత్త వలన ఆరోగ్యం పర్యావారణానికి కలిగే పరిణామాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు చెత్తను జనరేట్ చేసే సంస్థలు ప్రజలందరూ అవగాహనను పెంచుకోవడమే కాకుండా ఈ-వేస్ట్ డిస్పోజల్ తమ బాధ్యతగా స్వీకరించి పర్యావరణ పరిరక్షణకై కృషి చేసే విధంగా తర్ఫీదునిచ్చెను. కార్యక్రమం అనంతరం ర్యాలీ, మానవహారం, ఈ-వేస్ట్ పై ప్రతిజ్ఞ నిర్వహించెను. ఈ కార్యక్రమంలో గౌరవ ఎంపిడిఓ పి.సుజాత చెరుకూరు సర్పంచ్ కాలే అయ్యన్న, నాగేశ్వరావు మహేంద్ర రెడ్డి చెరుకూరు పంచాయతీ కార్యదర్శులు జై.రవిబాబు సచివాలయ సిబ్బంది గ్రామ నాయకులు డి.తిరపతయ్య ,వెంకటేశ్వర్లు స్వచ్ఛ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.






## కందుకూరు మున్సిపాలిటీని స్వచ్ఛ మున్సిపాలిటీగా

# తీర్చిదిద్దటమే నా లక్ష్యం

### ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ వాహనం ప్రారంభం -స్థానిక ప్రజలకు జ్యూట్ బ్యాగుల పంపిణీ

### ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పర్యావరణానికి పెను ముప్పు -ఎలక్ట్రానిక్ వ్యర్థాల రీసైక్లింగ్ కి ప్రజలు సహకరించాలి

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు









**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 19:**

కందుకూరు మున్సిపాలిటీని స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దటమే నా లక్ష్యమని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు పట్టణంలోని 15వ వార్డు లో శనివారం ఉదయం అజ్మల్ హుస్సేన్ హాస్పిటల్ ఏరియాలో జరిగిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ తో కలిసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్ణాంధ్రగా మన రాష్ట్రాన్ని తీర్చిదిద్దడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు.. థీమ్ లో భాగంగా నేడు ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ముందుగా కందుకూరు పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ వాహనాన్ని సబ్ కలెక్టర్ తో కలసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ప్రజలు ఎక్కడపడితే అక్కడ ఎలక్ట్రానిక్ వ్యర్థాలను పడేయడం వాటిలో విష పదార్థాలు భూమిలో కలసి పోవడం వల్ల కాలుష్యం పెరుగుతుందని అన్నారు. ఈ కాలుష్యాన్ని నివారించడానికి ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు..ఈ వేస్టేజ్ రీసైక్లింగ్ కు ప్రజలంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.. స్థానికులకు జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు. అనంతరం అక్కడ రోడ్లపై ఉన్న చెత్తను పార్టీ నాయకులు అధికారులతో కలిసి ఎమ్మెల్యే శుభ్రం చేసి మొక్కను నాటారు.

ఈ కార్యక్రమంలో కమిషనర్ కె. అనూష మున్సిపల్ డి ఈ గణపతి, కందుకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, ఉప్పుటూరి శ్రీనివాసరావు, వార్డు అధ్యక్షుడు షేక్ ఖలీల్, సలాం, భాష, గౌస్, రసూల్, సుభాని చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, వడ్డెళ్ళ రవిచంద్ర, ముచ్చు శ్రీనివాసరావు, రావి వెంకటేశ్వర్లు, మురారిశెట్టి వెంకట సుబ్బారావు, మోదడుగు వెంకటేశ్వర్లు కొత్తూరు వెంకట సుధాకర్, మహర్షి శీను, ముచ్చెర్ల ఉమామహేశ్వరరావు, కల్లూరి శైలజ ఇతర ముఖ్య నాయకులు మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆక్స్ ఫర్డ్ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే ఇంటూరి







**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 19**

జేఈఈ మెయిన్స్ ఫలితాలలో అద్భుత ఫలితాలు సాధించిన ఆక్స్ఫర్డ్ విద్యార్థులను స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అభినందించారు. శనివారం విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో కందుకూరు బిఆర్ ఆక్స్ఫర్డ్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించారని విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు తెలిపారు. అత్యుత్తమంగా ఆల్ ఇండియా ర్యాంకులు సాధించిన విద్యార్థులు కాటా వేణుగోపాల్ -(96), పొన్నగంటి యశ్వంత్ (312), షేక్ జబీర్ సుల్తాన్- (2946), విష్ణు ప్రియ -(3370),అశోక్ (5597),బొమ్మిశెట్టి హర్షిత -(11142),పార్థు (14542) అత్యుత్తమ ర్యాంకులు సాధించారని తెలిపారు. అంతేకాకుండా వంద మందికి పైగా జేఈఈ అడ్వాన్స్డ్ కు అరత సాధించారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శనివారం సాయంత్రం ఆ విద్యార్థులను, యాజమాన్య సిబ్బందిని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఆక్స్ఫర్డ్ విద్యా సంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి బాల భాస్కరరావు, బి. నరేంద్రబాబు,కళాశాల ప్రిన్సిపాల్స్,ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## సామ్రాట్ అశోక జయంతిని విజయవంతం చేయండి

### బుద్ధ, అంబేద్కర్, జాషువా సాహిత్య సంస్థల పిలుపు



**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 19:**

సామ్రాట్ అశోక 2329వ జయంతి సభలో బుద్ధిష్టులు, అంబేద్కర్టిలు, మానవతావాదులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలనీ బుద్ధ విహార ట్రస్ట్ అధ్యక్షులు అల్లు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ఉపాసక గాండ్ల హరిప్రసాద్, జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు ముప్పవరపు కిషోర్, ప్రధాన కార్యదర్శి చనమాల కోటేశ్వరరావు లు ఒక ప్రకటనలో తెలియజేశారు. బోధిసత్వ అంబేద్కర్ కు బౌద్ధ తాత్వికత, అశోకుని శాసనాల ,సంస్కృతి ద్వారా అందినది. అందుకే ప్రజాస్వామ్యయుతమైన ఆధునిక భారత రాజ్యాంగ రూపొందుటకు మూలపురుషుడైన అశోకుని జయంతిని ఏప్రిల్ 20 తేదీ ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు సింగరాయకొండ మెయిన్ రోడ్డులోని పాకల జంక్షన్ దగ్గర గల ధమ్మచక్ర బుద్ధ విహార కార్యాలయంలో జరుగుతుంది అని అన్నారు. ఆత్మీయ బౌద్ధ, అంబేద్కర్,అశోక,జాషువా అభిమానులు,ప్రజాస్వామ్యవాదులు సాహిత్య అభిమానులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఆహ్వాని స్తున్నాము అని ఈ ప్రకటనలో తెలియజేసారు . ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్యవేదిక అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా, పల్నాటి చెన్నయ్య తదితరులున్నారు.

## వర్ల రామయ్యకు శుభాకాంక్షలు

### తెదేపా అధికార ప్రతినిధి గోచిపాతల మోషే

**కందుకూరు పెన్ పవర్,ఏప్రిల్19:**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్యను తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల కమిటీ చైర్మన్ గా నియమించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు , ఐటి శాఖ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ బాబు కు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ధన్యవాదాలు తెలియజేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తాడేపల్లిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం వర్ల రామయ్యను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. రామయ్య ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే , ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్ , ఉలవపాడు మండలం తెలుగుయువత కార్యనిర్వహాక కార్యదర్శి గడ్డం నవీన్ తదితరులు ఉన్నారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

## సీతారామపురంలో
# స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భార్గవి. మస్తాన్ వలి








**సీతారామపురం పెన్ పవర్ ఏప్రిల్ 19**

ఈరోజు సీతారామపురం లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగింది ఎంఈఓ మస్తాన్వలి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అనేది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక కార్యక్రమం దీని ద్వారా కష్టంలో అనేక ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉండాలని అందరూ మంచి జీవితం గడపాలని ఈ కార్యక్రమం ప్రభుత్వం నిర్వహించింది కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ తమ చుట్టుపక్కల ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని పచ్చదనాన్ని పెంచడానికి కాలుష్యాన్ని వాదించడానికి సహాయపడుతుంది అన్నారు తదుపరి ఈవోపీఆర్డి భార్గవి మాట్లాడుతూ ప్రతి గ్రామం పట్టణం. ప్రతి కార్యాలయం మరియు ప్రతి విద్యాసంస్థలు శుభ్రంగా ఉండాలని కోరారు. ప్లాస్టిక్ వాడడం తగ్గించడం. వ్యర్ధాలను సరిగా పారవేయడం మరియు నీటి కాలుష్యాన్ని నివారించడం. ఈ కార్యక్రమము ఒక ముఖ్య లక్షణం. కార్యక్రమం లక్షణాలను ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా ప్రజలు స్వచ్ఛంగా ఉండాలని భావన కలుగుతుంది తదుపరి ర్యాలీగా బయలుదేరి స్థానిక జెడ్పిహెచ్ఎస్ స్కూల్లో ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్ధాలను సీతారామపురం జిల్లా పరిషత్ స్కూల్ వాళ్ళు అందజేశారు. తర్వాత పలు దుకాణాలలో వ్యర్ధాలను సేకరించారు కార్యక్రమంలో పిఓపిఆర్డి భార్గవి. ఎంఈఓ మస్తాన్వలి. వెలుగు సిబ్బంది. మరియు గ్రీన్ అంబాసిడర్ లు పాల్గొన్నారు.

# పెన్ పవర్
## నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# గౌతు లచ్చన్నకు ఘన నివాళులు అర్పించిన టీడీపీ శ్రేణులు

**కావలి పెన్ పవర్ - ఏప్రిల్19**

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, సర్దార్ గౌతు లచ్చన్న 20వ వర్ధంతిని సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు కావలి తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. కావలి పట్టణం మాగుంట పార్వతమ్మ రోడ్డుపై గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గౌతు లచ్చన్న అనుక్షణం పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసారని, బీసీల అభివృద్ధి కోసం తహ తహలాడే అటువంటి నాయకులను ఎల్లప్పుడూ స్మరించుకోవాలన్నారు. గౌతు లచ్చన్న వంటి గొప్పనేతను స్మరించుకునే అవకాశం రావడం గర్వకారణమన్నారు. ఆయన కుటుంబం తర తరాలుగా ప్రజాజీవితంలో కొనసాగుతుండటం, పేదలకు గొప్ప కార్యక్రమాలు చేయడం పట్ల కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లడానికి కృషిచేస్తామన్నారు. కార్మిక, రైతు ఉద్యమాల్లో గౌతు లచ్చన్న కీలక పాత్ర పోషించారని కార్మికులకు అండగా నిలబడ్డారన్నారు. ఆయన స్ఫూర్తితో ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో కావలి టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, కావలి రూరల్ మండలం అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, పట్టణ మహిళ అధ్యక్షురాలు అర్షియా బేగం, నాయుడు రాం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయమే ఎమ్మార్పీఎస్ లక్ష్యం



**సీతారామపురం పెన్ పవర్-ఏప్రిల్ 19**

ఈరోజు సీతారాంపురం మండలం గల స్థానిక ఎంపీడీవో ప్రాంగణం నందు విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటాలతో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని ఉద్యమం కోసం ఇక మంది ప్రాణ త్యాగం చేశారన్నారు. అలాగే సమాజంలో ఉండే అన్ని వర్గాల కోసం సామాజిక ఉద్యమాన్ని కూడా ఎమ్మార్పీఎస్ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సలహాదారుల కమిటీ నాయకులు డాక్టర్ కలివల ఎలిషా కుమార్. జిల్లా నాయకులు జాషువా. ఇజ్రాయిల్ ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ కిరణ్. రాజేష్. నాగయ్య. జై రావు. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# వి.ఎస్.యూలో యం బి ఏ విద్యార్థులకు క్యాంపస్ డ్రైవ్






**వెంకటాచలం, (పెన్ పవర్) ఏప్రిల్ 19**

వెంకటాచలం మండలం కాకుటూరు లోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ప్రాంగణంలో, ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో యం బి ఏ విద్యార్థుల కోసం క్యాంపస్ డ్రైవ్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంస్థ రిలయన్స్ రిటైల్ లిమిటెడ్ తరఫున ప్రతినిధులు పాల్గొని, ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 25 మంది విద్యార్థులు ఈ క్యాంపస్ డ్రైవ్‌లో పాల్గొనగా, వారిలో 10 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులు త్వరలోనే డిపార్ట్‌మెంట్ స్టోర్ మేనేజర్ హోదాలో సంస్థలో చేరనున్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ప్రిన్సిపాల్ ఆచార్య సి.హెచ్. విజయ మాట్లాడుతూ......"మా విద్యార్థులకు నైపుణ్యాలతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించడం విశ్వవిద్యాలయం ప్రధాన లక్ష్యం. ఈ విజయంతో మరిన్ని అవకాశాలను కల్పించే దిశగా కృషి చేస్తాం" అని తెలిపారు. అలాగే క్యాంపస్ డ్రైవ్ విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన ప్లేస్‌మెంట్ సెల్ అధికారిణి డాక్టర్ జి. సాయి శ్రవంతికి అభినందనలు తెలిపారు. ఈ అవకాశాన్ని కల్పించిన సంస్థకు మరియు ప్లేస్‌మెంట్ సెల్‌కు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# వి.పి.ఆర్. సాధారణ రాజకీయ నాయకుడు కాదు, అసాధారణ సేవకుడు, ప్రజా నాయకుడు...

### ఎంపీ గా గెలిచిన 10 నెలల వ్యవధిలో వి.పి.ఆర్. చేసిన అభివృద్ధి రికార్డ్ మరెవరికి సాధ్యం కానిది -చేజర్ల.వెంకటేశ్వర రెడ్డి.

**బ్యూరో రిపోర్టర్ పెన్ పవర్ నెల్లూరు - ఏప్రిల్ 19**

నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదినం ను పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం నందు ముదిరాజ్ సాధికార సమితి కన్వీనర్ పి.యల్.రావు ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా టిడిపి నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి హాజరయ్యారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి, కార్యక్రమానికి విచ్చేసిన టిడిపి నేతలకు తినిపించి సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లోకి రాక మునుపే పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేపట్టి జిల్లా వాసుల మన్ననలు పొందిన మహోన్నత వ్యక్తి వి.పి.ఆర్. అన్నారు. అమృతధార పేరిట ఉచిత త్రాగునీరు ప్లాంట్ లు, ఉచిత విద్య, వైద్యం తో పాటు ఆధునిక సౌకర్యాలతో కూడిన ట్రై సైకిళ్లను జిల్లా వ్యాప్తంగా ఉన్న వికలాంగులకు అందించి తన గొప్ప మనసును చాటుకున్న వ్యక్తి వి.పి.ఆర్.అని తెలిపారు. వి.పి.ఆర్. రాజకీయ నాయకుడు కాదు, సేవకుడు. ఎన్నికలకు ముందు వారు చేసిన సేవా కార్యక్రమాల కన్నా ఎంపీ గా గెలిచాక చేసిన సేవా కార్యక్రమాలే అందుకు ఋజువు అన్నారు. కోవూరు నియోజకవర్గం లో వ్యవసాయానికి ఉపయోగపడే పంట కాలువలను త్రవ్వించి రైతులకు



మేలు చేకూర్చారు వి.పి.ఆర్. సొంత నిధులను వెచ్చించి కాలువలను అభివృద్ధి చేశారు అని కేంద్రం నుంచి నిధులను రప్పించడమే కాక ఎన్నో పరిశ్రమలను నెల్లూరు బాట పట్టించారు. దాదాపు 80 వేల కోట్ల పై చిలుకు పెట్టుబడులతో రామాయపట్నం పోర్ట్ లో బీపీసీఎల్ రిఫైనరీ పరిశ్రమ ఏర్పాటు వి.పి.ఆర్. ఘనతే అన్నారు. కోవూరు నియోజకవర్గం అభివృద్ధి కై కేంద్ర నిధులను వి.పి.ఆర్. రప్పించారు. కేంద్రం నుంచి కోవూరు నియోజకవర్గం కు చేనేత క్లస్టర్ తీసుకువచ్చారు. జిల్లా పరిధిలోని జాతీయ రహదారుల అభివృద్ధి కోసం, ఫ్లై ఓవర్ల మంజూరు కోసం కేంద్ర స్థాయిలో వి.పి.ఆర్. విశేష కృషి చేశారు అని పార్లమెంట్ సభ్యులు గా గెలిచిన 10 నెలల వ్యవధి లో, గతం లో ఎవరూ చేయని విధంగా జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చిన ఘనులు వి.పి.ఆర్.అన్నారు. అనంతరం ముదిరాజ్ సాధికార సమితి కన్వీనర్ పి.యల్.రావు మాట్లాడుతూ సేవ కు ప్రతిరూపం వి.పి.ఆర్. ట్రస్ట్ ద్వారా ఎన్నో జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప వ్యక్తి వి.పి.ఆర్. అని జిల్లా అభివృద్ధి తో పాటు జిల్లా వ్యాప్తంగా చేపట్టే సేవా కార్యక్రమాల కోసం సొంత నిధులను వెచ్చించే గొప్ప వ్యక్తి విపి ఆర్. అన్నారు. వి.పి.ఆర్. చొరవ తో జిల్లా అభివృద్ధి వేగం పుంజుకుంది. నిధుల వెల్లువ, పరిశ్రమల రాక తో జిల్లా రూపు రేఖలు మారుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జన్ని.రవణయ్య, టిడిపి నగర అధ్యక్షులు మామిడాల. మధు, పార్టీ కార్యాలయం కార్యదర్శి ఊరందూరు సురేంద్ర బాబు, తెలుగు మహిళ అధ్యక్షురాలు పనబాక. భూలక్ష్మి, దొడ్డపనేని రాజానాయుడు, ఆప్కాబ్ మాజీ ఛైర్మన్ పాల్ శెట్టి, వాణిజ్య విభాగం అధ్యక్షులు దర్శి హరికృష్ణ, ఐటీడీపి అధ్యక్షులు షేక్ రసూల్,కప్పిర శ్రీనివాసులు, కంచి జ్ఞానేంద్ర, పొత్తూరు శైలజ, కప్పిర రేవతి, బిసి సెల్ నేత రాజా, తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి కొమరి.విజయమ్మ, ఉప్పు భాస్కర్, నారా శ్రీనివాసులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేపల్లి లో ఒకరోజు ముందుగానే సీఎం చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు

### అభివృద్ధికి బ్రాండ్ చంద్రబాబు నాయుడు -సీబీఎన్ 35 ఏళ్ల వయస్సులో ఉన్నప్పటి నుంచే ఆయనతో నడుస్తున్నా. ప్రజలందరి ఆశీస్సులు ముఖ్యమంత్రికి ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా.... సోమిరెడ్డి.




**వెంకటాచలం తోటపల్లి గూడూరు, (పెన్ పవర్) ఏప్రిల్ 19**

తోటపల్లి గూడూరు మండలం వెంకన్నపాళెంలో గిరిజనుల మధ్య సీఎం నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. ముఖ్యమంత్రి పుట్టినరోజు సంబరాల్లో ఆనందంగా భాగస్వాములైన గిరిజన బిడ్డలు. గిరిజన మహిళలకు చీరలు, చిన్నారులకు నోటు పుస్తకాలు, పెన్నులతో పాటు మిఠాయిలు అందజేసిన సోమిరెడ్డి. అనంతరం సోమిరెడ్డి మాట్లాడుతూ..... మా నాయకుడు చంద్రబాబు నాయుడి పుట్టినరోజు వేడుకలను గిరిజన బిడ్డల మధ్య జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది. చంద్రబాబు నాయుడు 35 ఏళ్ల వయస్సులో ఉన్నపటి నుంచి ఆయన వెంటే నడుస్తున్నా. నా రాజకీయ జీవితం ఆరంభం నుంచి ఒకే నియోజకవర్గం, ఒకే పార్టీ, ఒకే నాయకత్వంలో కొనసాగుతున్నందుకు గర్వపడుతున్నా, ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ బాబు నాయకత్వంలో పనిచేసే అవకాశం కూడా నాకు లభించిందని గొప్పగా చెప్పుకునేందుకు సంతోషిస్తున్నా, అభివృద్ధి కోసం నిరంతరం తపించే చంద్రబాబు నాయుడు పేరు చెబితేనే హైటెక్ సిటీ, అమరావతి రాజధాని, త్వరలో పూర్తికావస్తున్న పోలవరం ప్రాజెక్టు..ఇలా ఎన్నో గుర్తుకొస్తాయి. నాలుగో సారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న చంద్రబాబు నాయుడు గతంలో చేపట్టిన వివిధ సంస్కరణలు, కీలక నిర్ణయాల కారణంగా ఈ రోజు లక్షల మంది సాఫ్ట్ వేర్ ఉద్యోగులుగా స్థిరపడ్డారు.

అభివృద్ధికే కాదు...సంక్షేమానికి కూడా ఆయన మారుపేరు. ఈ రోజు సామాజిక పింఛన్ లబ్ధిదారులు అందుకుంటున్న రూ.4 వేలలో రూ.2840 పెంచిన ఘనత చంద్రబాబు నాయుడిదే. గత ప్రభుత్వం నామరూపాలు లేకుండా చేసిన అనేక వ్యవస్థలను మళ్లీ గాడిలో పెడుతున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు కార్పొరేషన్లను పునరుద్ధరించి ఆయా వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుస్తున్నారు. నరేంద్ర మోదీ, పవన్ కళ్యాణ్ సహకారం, సమన్వయంతో ఏపీని దేశానికే రోల్ మోడల్ గా తీర్చిదిద్దే కృతనిశ్చయంతో ముందుకు సాగుతున్నారు. ప్రజలందరి ఆశీస్సులు చంద్రబాబు నాయుడుకు, తెలుగుదేశం పార్టీకి ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అన్నారు.



## తాహసిల్దార్ కార్యాలయం ఆవరణంలో స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణాంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని నిర్వహించిన తాహసిల్దార్





**కావలి రూరల్- పెన్ పవర్ ఏప్రిల్ 19**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛంద- ఆంధ్రప్రదేశ్ అనే నినాదంతో కావలి పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో శనివారం తాహసిల్దార్ మరియు కార్యాలయం సిబ్బందితో కలిసి కార్యాలయ ఆవరణమును శుభ్రపరచుకున్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ పి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి నెల మూడో తేదీ ఈ కార్యక్రమాన్ని సిబ్బందితో కలిసి నిర్వహిస్తామని తెలిపారు. అలాగే పరిసరాల పరిశుభ్రతను మనం క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచుకున్నప్పుడే మనం ఆరోగ్యవంతులుగా ఉంటామని ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. మన అనారోగ్యానికి కారణాలు అపరిశుభ్రతని తాహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ , ఆర్ఐలు, వీఆర్వోలు సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్. మరియు ఎలక్ట్రికల్ వ్యర్థాలు. అవగాహనా ర్యాలీ.



**హుకుంపేట పెన్ పవర్.ఏప్రిల్ 19** హుకుంపేట మండల్ కేంద్రం పంచాయతీ లో సర్పంచ్ సమిడ. పూర్ణిమ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం లో భాగంగా ఎలక్ట్రానిక్ వ్యర్థలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించి ర్యాలీ చేసారు, ఒక్కసారి ఉపయోగం చేసే.ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేదించాలి.అని ప్రతిజ్ఞ చేసారు.. ఈ కార్యక్రమం లో సర్పంచ్ పూర్ణిమ, సెక్రటరీ సత్యనారాయణ,
ఎమ్. ఈ. వో. ఈశ్వర్ రావు, ఎంపీడీఓ ఆఫీస్
ఏ. వో. సన్యాసి రావ్,అంగన్వాడీ సూపెర్వైజర్ అప్పలనర్సమ్మ, వి. అర్. పి. రామయ్య,సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ టీచర్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డగా ఆదరించారు

- 4 వసంతాల మేయర్ పదవి సంతృప్తినిచ్చింది .
- ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగింది.
- సహకరించిన విశాఖ నగర ప్రజలకు, ప్రజాప్రతినిధులకు,అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు.
- విశాఖ నగర అభివృద్ధిలో భాగస్వామ్యం నా అదృష్టం.
- నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విశాఖపట్నం ఏప్రిల్ 19** మహా విశాఖ నగరపాలక సంస్థకు నాలుగు వసంతాలపాటు మేయర్ గా పదవిని బాధ్యతతో నిర్వర్తించినందుకు, విశాఖ నగర ప్రజలకు సేవలను, సంక్షేమ పథకాలను అందించినందుకు, మౌలిక సదుపాయాలను కల్పించినందుకు చాలా సంతృప్తినిచ్చిందని , సహకరించిన విశాఖ నగర ప్రజలకు,ప్రజా ప్రతినిధులకు, కార్పొరేటర్లకు, అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలును విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలు విశాఖ అభివృద్ధికి ఎంతో కృషి చేశామని, పార్టీలకు అతీతంగా ప్రతి కార్పొరేటర్ కు సమదృష్టితో మనస్ఫూర్తిగా నిధులు కేటాయిస్తూ విశాఖ అభివృద్ధికి కృషి చేశానని, ఈ 4 సంవత్సరాలలో ఎంతో జటిలమైన సమస్యలను పరిష్కరించామని , కరోనా వ్యాప్తి సమయంలో ప్రజలకు అండగా ఉంటూ వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధను చూపామన్నారు.ముఖ్యంగా అడివి వరం నుండి గోశాల రోడ్డు, జగదాంబ నుండి పూర్ణ మార్కెట్ పాత పోస్ట్ ఆఫీస్ వరకు రోడ్లు, "బస్ బే" లు, జంక్షన్ల అభివృద్ధి మొదలైనవి చేపట్టడం జరిగిందని. నేడు నాకు వ్యతిరేకంగా ఓటు వేసిన ప్రతి కార్పొరేటర్ కు తెలుసని వారికి నిధులు కేటాయింపులో ఎటువంటి వివక్షతను చూపలేదని అలాగే నాలుగు సంవత్సరాల ఒక నెలపాటు మేయర్ క్యాంప్ కార్యాలయం నా సొంత భవనాన్ని వినియోగించుకున్నందున కార్పొరేషన్ నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోలేదని , అలాగే విశాఖ నగరం మరో ఢిల్లీ కాకూడదని ఉద్దేశంతో విశాఖ నగరం కాలుష్యానికి గురికాకుండా, ప్రజల ఆరోగ్యమే పరమావధిగా భావిస్తూ ప్రతి సోమవారం తమ సొంత వాహనాన్ని వదిలి ఏపీఎస్ఆర్టీసీ బస్సులో జీవీఎంసీ కి రావడంతో పాటు జీవీఎంసీ ఉద్యోగులను కూడా వారి వాహనాలను వదిలి వచ్చేలా అవగాహన కల్పించామన్నారు. జీవీఎంసీ మేయర్ గా తమ క్యాంపు కార్యాలయంలో జీవీఎంసీ ఏర్పాటుచేసిన ప్రతి వస్తువును తిరిగి జీవీఎంసీకి అప్పజెప్పడం జరుగుతుందని ఆమె తెలిపారు. విశాఖ నగర అభివృద్ధికి కృషి చేస్తూ,నగర ప్రజలకు ఎన్నో సేవలను అందించిన సంతృప్తిని ఆశ్వాదించే భాగ్యానికి నోచుకోకుండా , అన్ని వార్డుల్లో కార్పొరేటర్లకు వార్డు అభివృద్ధి పనులను మేయర్ గా మంజూరు చేసిన నాకు నేడు మేయరు పై అవిశ్వాస తీర్మానం పెట్టిన తీరు ఎంతో కలచి వేసిందని, ఆవేదనకు లోనయ్యానని ఆమె విషాదాన్ని వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో యాదవ కులానికి చెందిన బీసీ మహిళనైన నేను విశాఖ నగర మేయర్ గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి నేటి వరకు నాలుగు వసంతాల కాలంలో విశాఖ అభివృద్ధిలో భాగస్వామ్యమై నగరాభివృద్ధికి ఎంతో కృషి చేశానని, దేశంలోనే విశాఖ నగరం గర్వించేలా స్వచ్ఛ సర్వేక్షన్ లో ఎన్నో ర్యాంకులు సాధించామని అందుకు ఇప్పటివరకు సహకరించిన నగర ప్రజలకు అధికారులకు, ప్రజాప్రతినిధులకు ,కార్పొరేటర్లకు పార్టీ పెద్దలకు మరియు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వారికి, వైఎస్ఆర్సిపి నాయకులు ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వారికి, మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ వారికి,మాజీ శాసనసభ్యులు కర్ణం ధర్మశ్రీ వారికి, కురసాల కన్నబాబు వారికి మరియు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, రిపోర్టర్లకు, కెమెరామెన్లకు, మరీ ముఖ్యంగా నా విశాఖ నగర ప్రజలుకు ప్రత్యేక ధన్యవాదాలను తెలుపుతూ మేయర్ గా సెలవు తీసు కుంటున్నాని నగర మేయర్ శనివారం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## సంస్థాగత ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పించాలి





- ప్రస్తుత మండల టిడిపి అధ్యక్ష కార్యదర్శుల వల్ల పార్టీకి పెను ప్రమాదం.
- నారా చంద్రబాబు నాయుడు జైలుకెళ్లిన సమయంలో తాము పెద్ద ఎత్తున నిరసనలు తెలియజేశాము.
- అరకు పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పాంగి శాస్త్రిబాబు, టీడిపి నాయకులు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 19.**మండల టిడిపి పార్టీలో స్వార్థపూరిత రాజకీయ నాయకుల వల్ల పార్టీకి భారీ నష్టం కలుగుతుందని, ఆసమర్థ నాయకుల స్వార్ధ ప్రయోజనాలకు నిస్వార్థ పార్టీ నాయకులు, కార్యకర్తలు బలి అయిపోతున్నారని, మండలంలో సముచితస్థానంలో ఆ సమర్థ నాయకులు ఉండడం వల్లే మండల టిడిపి పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని అరకు పార్లమెంట్ టిడిపి ఆర్గనైజేషన్ సెక్రటరీ పాంగిశాస్త్రిబాబు అన్నారు. మండల కేంద్రంలో శనివారం మండల టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో టిడిపి పార్టీ సంస్థాగత ఎన్నికల్లో ఐదు సంవత్సరాలుగా పార్టీ కోసం పని చేసిన వారిని సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. మండల టిడిపి పార్టీలో ప్రస్తుతం ఉన్న అధ్యక్ష కార్యదర్శుల వల్ల పార్టీకి తీవ్రం నష్టం కలుగుతుందని, వారి అసమర్థత వలన పార్టీకి పెను ప్రమాదం పొంచి ఉంది అన్నారు. పార్టీ సంస్థాగత ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడిన వారికి అవకాశం ఇవ్వకుండా ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. టిడిపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ అభివృద్ధికి ఇప్పుడున్న మండల టిడిపి అధ్యక్ష కార్యదర్శులు పనిచేయలేదని, గతంలో ఎక్కడ దాక్కున్నారని ప్రశ్నించారు. గతంలో స్కిల్ డెవలప్మెంట్ కేసులో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జైలుకెళ్లిన సమయంలో ఇప్పుడున్న అధ్యక్ష కార్యదర్శులు చంద్రబాబు తప్పు చేశారు కాబట్టి జైలుకెళ్లాడని చెప్పుకుంటూ తిరగారని, అప్పట్లో కనీసం ఆయన అరెస్టు కొరకు స్పందించలేదన్నారు. అప్పటి ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబు నాయుడు ఎటువంటి తప్పులు చేయకపోయినా గత ప్రభుత్వం తప్పుడు కేసులో ఇరికించారని నిరసన తెలియజేస్తు తాము మాత్రమే పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టమని అన్నారు. ప్రస్తుత మండల టిడిపి అధ్యక్ష కార్యదర్శులు పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరము కావస్తున్న నేటికీ ఒక్కసారి కూడ 23 పంచాయితీలలో పార్టీ సమావేశం ఏర్పాటు చేసిన దాఖలాలు లేవన్నారు. పార్టీ సంస్థాగత ఎన్నికల్లో కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పించకపోతే జిల్లా ఇంచార్జ్ మంత్రి గుమ్మడి సంధ్యారాణి దృష్టికి, రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్ల శ్రీనివాస్ దృష్టికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి సమస్యను తీసుకువెళ్లి పరిష్కారం అయేంతవరకు పోరాటం చేస్తామని తెలిపారు. ప్రస్తుత మండల అధ్యక్ష కార్యదర్శుల తీరుతో మండలంలో టిడిపి పార్టీకి పెనుప్రమాదం పొంచి ఉందన్నారు. పార్టీని బలోపేతం చేయకుండా తిరోగమనానికి పాల్పడుతున్న ఈ నాయకుల పై అధిష్టానం దృష్టి పెట్టి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల అధ్యక్షుడు రాణసింగి నీలకంఠం పాత్రో, దారెల వైస్ సర్పంచ్ దిల్ నాయక్, యూనిట్ ఇంచార్జ్ లు కూడ సుబ్రహ్మణ్యం, కిముడు రామదాసు, పెనుమాలి చిరంజీవి, వార్డ్ మెంబర్స్ భాస్కరరావు, వెంకట్రావు, కామేశ్వరరావు, బూత్ కమిటీ ఇన్చార్జి లు పరశురాం, గోపాల్, సీనియర్ నాయకులు రఘునాథ్, జాంబీరి రామన్న, సదానందం, నాగేశ్వరరావు, బాలన్న, భగీరథి తదితరులు పాల్గొన్నారు.

## వేములపూడిలో అరకోటి భూమి కబ్జా





**-ఊరి మద్యలో విలువైన భూమి ఆక్రమణ**
**-వేములపూడిలో ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కరువు**

**నర్సీపట్నం, పెన్ పవర్ (ఏప్రెల్ 19) :**నాయకుల అండదండలు ఉన్నాయో లేక అధికారులతో కుమ్మక్కయ్యాడో కానీ వేములపూడి నడిబొడ్డులో సుమారు 50 లక్షల విలువచేసే ప్రభుత్వ భూమిలో దర్జాగా షెడ్డు నిర్మాణం చేస్తున్నాడు ఆ ఆసామి. స్థానికుల కథనం ప్రకారం చింతల నానాజీ అనే వ్యక్తి గత కొంతకాలంగా ప్రభుత్వ భూమిపై కన్నేశాడు. వేములపూడి నడిబొడ్డున రోడ్డుకి ఆనుకొని ఉన్న భూమిలో షెడ్డు నిర్మాణం కోసం భూమిని చదును చేశాడు. ఈ షెడ్డు నిర్మాణం పునాది స్థాయిలో ఉండగానే తహాశీల్దార్ కు ఫిర్యాదు అందడంతో పిలిచి హెచ్చరించినట్లు సమాచారం. అయితే కొద్ది రోజులు ఆ నిర్మాణం జోలికి పోకుండా మౌనంగా ఉన్నాడు. తరువాత నాయకులే హామీ ఇచ్చారో లేక అధికారులు కుమ్మక్కయ్యారో గాని మళ్ళీ జోరుగా నిర్మాణం ప్రారంభించాడు. కొద్ది రోజుల్లోనే షెడ్డు నిర్మాణం చకచకా జరిగిపోయింది. రోజు అటువైపు తిరిగే పంచాయతీ సెక్రటరీ గాని, మిగతా అధికారులు గానీ అటువైపు కన్నెత్తి చూడలేదు. అటువైపు చూడకూడదు అనుకున్నారో, లేక నిజంగానే చూడలేదో కానీ నానాజీ మాత్రం ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాన్ని పూర్తి చేశాడు. ఇంత విలువైన భూమి ఆక్రమణకు గురైనా నాయకులు గాని అధికారులు గాని స్పందించకపోవడం పట్ల స్థానికంగా విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఎవరూ స్పందించకపోవడంతో విషయాన్ని స్థానికులు మీడియా దృష్టికి తీసుకువచ్చారు. ఒకరకంగా వేములపూడి పంచాయతీలో ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కరువైందని చెప్పవచ్చు. ఎందుచేతనంటే పంచాయతీ శివార్లలో అడవిరాజులు గుడికి సమీపంలో సుమారు 75 సంవత్సరాల వయసు గల భారీ వృక్షం ఇటీవల కురిసిన వర్షాలకు, గాలులకు నేల కూలింది. అయితే నిబంధనల ప్రకారం అధికారులు వేలం నిర్వహించి చెట్టును విక్రయించాల్సి ఉండగా, కనీసం పట్టించుకోలేదు. దీంతో అక్రమార్కులు దర్జాగా నేలకొరిగిన చెట్టును ముక్కలుగా నరికి పట్టుకుపోయారు. అయినప్పటికీ అధికారుల నుండి ఎలాంటి చలనం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కబ్జా భూమిని స్వాధీనం చేసుకోవడమే కాకుండా, చెట్టును తరలించుకుపోయిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## 23వ తేదీన మండల సర్వసభ్య సమావేశం

ఎంపీడీవో ఉమామహేశ్వరరావు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఏప్రిల్ 19:** గూడెం కొత్తవీధి మండలం ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఈనెల 23వ తేదీ బుధవారం ఉదయం 11 గంటల నుండి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షుల అధ్యక్షతన నిర్వహించటం జరుగుతుందని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.1994 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం అనుసరించి సమావేశం నిర్వహించడం జరుగుతుందని, కావున ఎంపీపీ,జడ్పీటీసీ,వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, కో ఆప్షన్ సభ్యులు, అన్ని శాఖల అధికారులు సమావేశానికి హాజరు కావాలని తెలిపారు.

## కెమికల్ కళాశాలలో జాతీయ అగ్నిమాపక సేవా వారోత్సవాలు



**విశాఖ పెన్ పవర్ ఏప్రిల్ 19:**విశాఖపట్నం నందు గల ప్రభుత్వ కెమికల్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి రమణ గారి ఆధ్వర్యంలో జాతీయ అగ్నిమాపక సేవా వారోత్సవాలు (తేదీ 14-4-20 25 నుండి 20-4-2025వ తేదీ) లో భాగం గా 19-4-2025 న విశాఖపట్నం జోన్-1, రీజనల్ ఫైర్ ఆఫీసర్ శ్రీ డి.నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కళాశాలలో పార్ట్ టైం కోర్సెస్ గా నిర్వహిస్తున్న ఇండస్ట్రియల్ సేఫ్టీ,కెమికల్ సేఫ్టీ, ఫైర్ సేఫ్టీ వంటి కోర్సెస్ లో విద్యార్థులుగా చేరిన వివిధ పరిశ్రమలలో పనిచేస్తున్న ఉద్యోగులను ఉద్దేశించి అగ్ని ప్రమాదాలు జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలి, ప్రమాదం జరిగితే దానిని ఎలా నివారించాలి, విపత్తుల సమయంలో ఉపయోగించ వలసిన పరికరాల గురించి మరియు ప్రమాదాల సమయంలో సిబ్బంది ఎలా సమయోచితంగా ప్రవర్తించాలి అన్న విషయంపై అవగాహన కల్పించారు. వివిధ పరిశ్రమలలో, భవంతుల లో, స్టోరేజ్ యార్డ్స్ లో జరుగుచున్న అగ్ని ప్రమాదాల నుంచి నివారణ ఉపాయాలను తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. సేఫ్టీ కన్సల్టెంట్ శ్రీ జయంతి లచ్చయ్య ఎలక్ట్రికల్ సేఫ్టీ, ఫైర్ ప్రివెన్షన్ పై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేషనల్ ఫైర్ సర్వీస్ వీక్ సందర్భంగా ఫైర్ సేఫ్టీ గురించి అవగాహన కల్పించుకోవడం చాలా ఉపయోగకరమని వివరించారు. అదేవిధంగా సేఫ్టీ విద్యార్థులకు ప్రాక్టికల్స్ లో భాగంగా ఆంధ్రప్రదేశ్ డిజాస్టర్ మేనేజ్మెంట్ వారి ఆధ్వర్యంలో ఫైర్ సర్వీసెస్ ఎమర్జెన్సీ, ప్రిపేర్డ్నెస్ ,రెస్పాన్స్ అండ్ ఫైర్ ఫైటింగ్ టెక్నిక్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి రమణ , సేఫ్టీ కరికులం కో-ఆర్డినేటర్ ఏ.వరహాలు , వి.శ్రీకాంత్ , సేఫ్టీ ఎక్స్పెర్ట్స్,సేఫ్టీ మెంబర్స్ మరియు వివిధ పరిశ్రమలలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సేఫ్టీ కోర్సెస్ విద్యార్థులు శ్రీ సిహెచ్ .స్ ఎస్ ప్రసాద్ రావు ,శ్రీ డి.తులసి రావు , శ్రీ జి. కనకయ్య మరియు నాగపూర్ లో గల నేషనల్ ఫైర్ ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థులు పాల్గొని ఫైర్ సేఫ్టీ పై అవగాహన కల్పించుకొని ,కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు.

## ప్రతిష్టాత్మక స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర



కింగ్ జార్జ్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్.పి.శివానంద



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 18 :** ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన ప్రతిష్టాత్మక స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం అయిన శనివారం న కింగ్ జార్జ్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్.పి.శివానంద థీమ్ అయిన ఈ - వ్యర్థా లుమీద ఆసుపత్రి డాక్టర్స్ నర్సులు మరియు సిబ్బందితో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ప్రతి ఒక్కరితో ప్రతిజ్ఞ చేయించి, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది. ఈ వ్యర్థాలు అయిన ఎయిర్ కండిషనర్స్, బ్యాటరీస్ ల్ ఈ డి లైట్స్ డెస్క్ టాప్స్ క్యాట్రిడ్జ్ లు మొబైల్ ఫోన్ లు, ఫాన్స్, సీపీయూ లు మొదలైనవి భూమిలో కలిసి పోవడం సముద్ర జలాలకు కూడా ప్రమా దకరం అని పర్యావరణానికి ముప్పు వాటిల్లు తుందని క్యాన్సర్ కి కూడా ఇది ఒక కారణం కాబట్టి, అందరూ ఈ వ్యర్థాలు బయట పడవే యకుండా రీసైక్లింగ్ చేసే సంస్థలకు అందచేసి ఈ వ్యర్థాల వలన కలిగే నష్టాలను తగ్గించడానికి కృషి చేయాలి అని అవగాహన కల్పించారు. తర్వాత హాస్పిటల్ లో ఈ వ్యర్థాల మీద ర్యాలీ నిర్వహించారు. అన్ని విభాగాలలో ఉన్న ఈ వ్యర్థాలను సేకరించగా వచ్చిన 2 టన్నులు ప్రభు త్వం మరియు కలెక్టర్ వారి ఆదేశాల ప్రకారం ఈ వ్యర్థాల నిర్వహణ సంస్థకు అప్పగించడానికి సేకరించడం జరిగింది

ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్.పి.శి వానంద తో పాటు డిప్యూటీ సూపరింటెండెంట్లు డా.డి. రాధాకృష్ణన్, డా.జి.వాసవిలత, డా.వి.ర వి, డిసిఎస్ఆర్.ఎం.ఓ డా. జి.మెహర్ కుమార్, అడ్మినిస్ట్రేటర్ బి. వి. రమణ, స్వచ్ఛ ఆంధ్ర నోడ ల్ అధికారి డా.ఏ.రాజేష్, నర్సింగ్ సూపరిం టెం డెంట్లు సి.హెచ్.పద్మావతి. ఎన్.కల్పనా మౌ ళి, మినిస్టీరియల్ సిబ్బంది మరియు నర్సింగ్ స్టూ డెంట్స్ ఈ యొక్క కార్యక్రమం లో పాల్గొన్నారు.

# మళ్లీ నెల్లూరుకు అనిల్



**నెల్లూరు, ఏప్రిల్ 19, పెన్ పవర్:**
మాజీ మంత్రి అనిల్ కుమార్ మరోసారి నెల్లూరు రాజకీయాల్లో యాక్టివ్ అయ్యేందుకు సిద్ధమవుతున్నట్లు కనిపిస్తుంది. నెల్లూరు పట్టణ నియోజకవర్గం నుంచి రెండు సార్లు గెలిచిన అనిల్ కుమార్ ను 2024 ఎన్నికల్లో వైసీపీ అధినేత వైఎస్ జగన్ నరసరావుపేట ఎంపీగా పంపారు. అప్పట్లో ఎంపీతో పాటు స్థానిక నేతలతో అనిల్ కుమార్ యాదవ్ కు పొసగకపోవడంతో ఆయనను పార్లమెంటుకు పంపాలన్న ఉద్దేశ్యంతో నరసరావుపేట నుంచి వైసీపీ అభ్యర్థిగా జగన్ నిలబెట్టారు. అయితే గత ఎన్నికల్లో కేవలం మూడు పార్లమెంటు స్థానాల్లోనే గెలవడం, అనిల్ కుమార్ యాదవ్ కూడా ఓటమి పాలు కావడంతో కొన్నాళ్ల నుంచి ఆయన మౌనంగా ఉంటున్నారు. అయితే గత కొద్ది రోజుల నుంచి ఆయన తిరిగి నెల్లూరు రాజకీయాల్లో యాక్టివ్ అవుతున్నట్లు కనిపిస్తుంది. వరసగా కార్యకర్తలతో సమావేశం అవుతున్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ తో సమావేశమయిన తర్వాత ఆయనకు క్లారిటీ వచ్చినట్లుంది. అందుకే తిరిగి ఆయన నెల్లూరు జిల్లా పాలిటిక్స్ లోనే కొనసాగాలని నిర్ణయించుకున్నట్లు కనపడుతుంది. నెల్లూరు జిల్లాలోనే ఎక్కువగా తిరుగుతూ పార్టీ క్యాడర్ ను తిరిగి ఉత్తేజం చేసే ప్రయత్నం అనిల్ కుమార్ యాదవ్ చేస్తున్నారు. 2024 ఎన్నికల ముందు వరకూ నెల్లూరు జిల్లా వైసీపీకి కంచుకోటగా ఉండేది. కానీ 2024 ఎన్నికల్లో పూర్తిగా ఫ్యాన్ పార్టీ పట్టు కోల్పోయింది. గెలిచే స్థానాల్లో కూడా ఓటమి పాలయింది. ఈ నేపథ్యంలో అనిల్ కుమార్ యాదవ్ ను తిరిగి నెల్లూరు జిల్లాకు పంపాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్ నిర్ణయించినట్లు తెలిసింది. ఈ మేరకు ఆయన మాటలను, ఆహార్యం చూస్తుంటే అర్థమవుతుంది. నెల్లూరు జిల్లా అనిల్ కుమార్ సొంత ప్రాంతం కావడంతో పాటు బీసీ సామాజికవర్గానికి చెందిన నేత కావడంతో అనిల్ ను తిరిగి జిల్లానుంచి పోటీ చేయించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిసింది. ఈ మేరకు జగన్ స్పష్టమైన హామీ ఇవ్వడంతో నెల్లూరు జిల్లాలో తిరిగి పట్టు నిలుపుకునేందుకు అనిల్ కుమార్ యాదవ్ ప్రయత్నిస్తున్నారు. వైసీపీ ప్రతిపక్షంలో ఉండగా, అధికారంలో ఉండగా ఫైర్ బ్రాండ్ గా ముద్ర పడిన అనిల్ సేవలను తిరిగి నెల్లూరు జిల్లాలోనే వినియోగించుకోవాలని డిసైడ్ అయినట్లు తెలిసింది.అయితే మరొక ప్రచారం కూడా విస్తృతంగా జరుగుతుంది. అనిల్ కుమార్ యాదవ్ వెంకటగిరి వైపు పడిందని పెద్దయెత్తున సోషల్ మీడియాలో క్యాంపెయిన్ జరుగుతుంది. అయితే వెంకటగిరిలో ఇప్పటికే ముఖ్యమైన నేత నేదురుమిల్లి రామ్ కుమార్ రెడ్డి ఉండటంతో ఆయనను తప్పించి అనిల్ కుమార్ యాదవ్ ను పంపుతారని అనుకోలేం. ఆయనకు తిరిగి నెల్లూరు టౌన్ నుంచి పోటీ చేయించే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు కనపడుతుంది. అనిల్ కూడా తనకు పట్టున్న నెల్లూరు పట్టణం నుంచి తిరిగి పోటీ చేయాలన్న పట్టుదలతో ఉన్నట్లు కనిపిస్తుంది. ప్రసుతం నెల్లూరు సిటీ,రురల్ కో ఆర్డినేటర్ గా అనిల్ కుమార్ యాదవ్ కొనసాగుతున్నారు. మొత్తం మీద వైసీపీ ఫైర్ బ్రాండ్ మళ్లీ యాక్టివ్ అవుతున్నట్లు కనిపిస్తుంది.

# అమాత్య... యోగం ఎప్పుడు

**విజయవాడ,, ఏప్రిల్ 19, పెన్ పవర్:**
జనసేన నేత నాగబాబుకు మంత్రి పదవి అందనంత దూరంలోనే ఉంది. ఆయనకు అస్సలు మంత్రి పదవి వస్తుందా? రాదా? అన్నది అనుమానం ఇప్పుడు అందరిలోనూ బయలుదేరింది. ఎమ్మెల్యే అయిన తర్వాత ఆయనకు మంత్రి పదవి వస్తుందని, పార్టీ కోసం కష్టపడిన నాగబాబుకు మంత్రి పదవి ఇవ్వడంలో ఎవరికీ అభ్యంతరం ఉండదని పవన్ కల్యాణ్ బహిరంగంగానే చెబుతున్నారు. పార్టీ కోసం కష్టపడిన వారెవరైనా సరే పదవులు వస్తాయని పవన్ అన్నారు. పవన్ కల్యాణ్ చెప్పిన దాని ప్రకారం ఉగాది నాటికే నాగబాబు మంత్రి పదవి లభిస్తుందని చెప్పారు. అయితే ఉగాది వెళ్లిపోయినా ఇప్పటి వరకూ నాగబాబు మంత్రి పదవిపై ఊసే లేదు. పవన్ కల్యాణ్ చిన్న కుమారుడికి సింగపూర్ లో ప్రమాదం జరగడం, తర్వాత ఆయన వెన్ను నొప్పితో బాధపడుతుండటంతో పాటు కొన్ని సమస్యలతో నాగబాబు మంత్రి పదవి మరికొన్నాళ్లు వాయిదా పడినట్లు తెలిసింది. దీంతో పాటు చంద్రబాబు నాయుడు కూడా ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. అక్కడి నుంచి పదిహేడో తేదీ నుంచి ఐదు రోజుల పాటు యూరప్ పర్యటనలో ఉంటారు. చంద్రబాబు తన 75వ పుట్టిన రోజు వేడుకలను జరుపుకునేందుకు వెళుతున్నారు. దీంతో పాటు వచ్చే నెల 2వ తేదీన ప్రధాని మోదీ పర్యటన అమరావతిలో ఉండనుంది. అంటే మే మొదటి వారం వరకూ నాగబాబు మంత్రి పదవి గురించి ఆలోచన చేసే అవకాశం ఉండకపోవచ్చు. నాగబాబును పిఠాపురం నియోజకవర్గానికి పంపిన పవన్ కల్యాణ్ అక్కడ పరిస్థితులను చక్కబెట్టాలని భావిస్తున్నారని తెలిసింది. మంత్రి పదవిలో ఉంటే పిఠాపురంలో మరింతగా రాజకీయ ఇబ్బందులు ఎదురవుతాయన్న ఆలోచన కూడా పవన్ చేస్తున్నట్లు తెలిసింది. ఎమ్మెల్సీగా ఉండి పిఠాపురంలో అన్నీ చక్కబెట్టేందుకు నాగబాబు సేవలను ఉపయోగించుకుంటే మంచిదని పవన్ కల్యాణ్ ఆలోచిస్తున్నట్లు పార్టీ వర్గాలు కూడాచెబుతున్నాయి. అందుకే పవన్ కల్యాణ్ కూడా మంత్రి పదవి విషయంలో చంద్రబాబు వద్ద పట్టుబట్టడం లేదని, నిజంగా మంత్రి పదవి ఇవ్వాలనుకుంటే వెంటనే చంద్రబాబుతో మాట్లాడి గవర్నర్ అపాయింట్ మెంట్ తీసుకుని ప్రమాణ స్వీకారం చేయించేవారంటున్నారు.. కుటుంబంలో ఇద్దం మంత్రివర్గంలో ఉంటే పార్టీని బలోపేతం చేయడం కుదరదని కూడా పవన్ కల్యాణ్ భావిస్తున్నారని అంటున్నారు. అందుకే నాగబాబుకు పిఠాపురం బాధ్యతలను అప్పగించి తాను జిల్లాల పర్యటనలు చేయించాలన్న ఉద్దేశ్యంతో పవన్ కల్యాణ్ ఉన్నట్లు చెబుతున్నారు. ఏమాత్రం పవన్ కల్యాణ్ కు ఆలోచన ఉన్నా వెంటనే మంత్రి పదవి విషయం చంద్రబాబు వద్ద ప్రస్తావించే వారంటున్నారు. దీంతో పాటు ఇప్పుడు మంత్రి వర్గ విస్తరణ జరిపితే చంద్రబాబుకు కూడా తలనొప్పిగా ఉంటుంది. స్థానిక సంస్థల ఎన్నికలు కూడా వస్తున్న నేపథ్యంలో నాగబాబుకు మంత్రి పదవి ఇప్పట్లో లేనట్లేనన్న ప్రచారం మాత్రం జనసేన లో బాగా వినపడుతుంది.

# రోజాకు జనసేన వార్నింగ్



**తిరుపతి, ఏప్రిల్ 19,పెన్ పవర్:** తిరుమల గోశాల వివాదం రచ్చ రచ్చ అవుతోంది. గోవుల మరణాలపై వైసీపీ వర్సెస్ టీడీపీ యుద్ధమే జరుగుతోంది. భూమనకు మద్దతుగా గురువారం రోజా ఎంట్రీ ఇచ్చారు. అయితే, టీటీడీనో, టీడీపీనో విమర్శించకుండా పవన్ కల్యాణ్‌పైనే ఎక్కువగా అటాక్ చేస్తూ మైండ్ గేమ్ ఆడారు ఆర్కే రోజా. సనాతన ధర్మాన్ని కాపాడుతానని చెబుతున్న పవన్ కల్యాణే.. టీటీడీ అరాచకాలు, గోవుల మృతిపై సమాధానం చెప్పాలని నిలదీశారు. తిరుమల వెంకన్నతో పెట్టుకుంటే ఎవరికీ పుట్టగతులు ఉండవని.. పవన్‌కు కూడా ఇటీవలే ఈ విషయం అనుభవంలోకి వచ్చిందంటూ.. పరోక్షంగా మార్క్ శంకర్ ఘటనను ప్రస్తావిస్తూ కాంట్రవర్సీ కామెంట్స్ చేశారు.తమ సేనానిని రోజా అన్నేసి మాటలు అంటుంటే జనసైనికులు ఊరుకుంటారా? ఆ పార్టీ సీనియర్ లీడర్ బొలిశెట్టి సత్యనారాయణ, జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్‌లు రంగంలోకి దిగారు. రోజాకు అర్థమయ్యే భాషలోనే ఘాటైన విమర్శలు చేశారు. గోశాల ఘటనపై భూమన కరుణాకర్‌రెడ్డి డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు.కరుణాకర్‌రెడ్డి హారతి డ్రామా ఆడారని.. ఇప్పుడు గోవుల డ్రామా ఆడుతున్నారని జనసేన నేత బొలిశెట్టి సత్యనారాయణ మండిపడ్డారు. భూమాన వలన తిరుమల ప్రతిష్ఠ దిగజారిందన్నారు. గోశాలకు వెళ్లనివ్వడం లేదని కరుణాకర్ రెడ్డి అనడం పచ్చి అబద్ధమన్నారు. ఇక, రోజాను మాటలతో చెడుగుడు ఆడుకున్నారు బొలిశెట్టి. ఆర్కే రోజా.. ఆడా, మగా, హిజ్రా కూడా కాని.. నాల్గవ జాతికి చెందిన వ్యక్తి అంటూ ఫైర్ అయ్యారు. రోజా గతంలో దర్శనం టికెట్లు బ్లాక్‌లో అమ్ముకొని కోట్లు గడించారని విమర్శించారు. ఇప్పుడా దందా ఆగిపోవడంతో.. తిరుమలపై అసత్య ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.జనసేన విశాఖ కార్పొరేటర్, ఫైర్ బ్రాండ్ లీడర్.. మూర్తియాదవ్ మరింత రెచ్చిపోయారు. టీటీడీ చైర్మన్‌గా కరుణాకర్‌రెడ్డి కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల కొండపై అన్యమత ప్రచారానికి ఒడిగట్టారని విమర్శించారు. ఇప్పుడు గోశాల వివాదం తీసుకువచ్చి తిరుమల పవిత్రతను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.రోజా.. చిత్తూరు చిత్రాంగి అని.. ఐరన్ లెగ్ లేడీ అంటూ మండిపడ్డారు మూర్తి యాదవ్. రోజా తన ఐరన్ లెగ్‌తో వైజాగ్ ఋషికొండ ప్యాలెస్‌కు గృహ ప్రవేశం చేశారని.. అది ఇప్పటికీ అలాగే ఉండిపోయిందని ఎద్దేవా చేశారు. నగరి ప్రజలు రోజా నడ్డి విరిచిన ఇంకా బుద్ధి రాలేదని అన్నారు. రోజా ఆ చిత్రాలలో నటించలేదని తిరుమలలో ప్రమాణం చేయగలరా? అని ప్రశ్నించారు మూర్తి యాదవ్.టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ వైజాగ్ వాడు అంటూ చులకన చేసి మాట్లాడారని రోజాను తప్పుబట్టారు. వారం రోజులలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌కు బహిరంగ క్షమాపన చెప్పాలని డిమాండ్ చేశారు. రోజా సారీ చెప్పకపోతే.. ఆమెను వైజాగ్‌లో అడుగుపెట్టనివ్వమని సవాల్ చేశారు మూర్తి యాదవ్.

## ఎమ్మెల్యే బెదిరింపులపై విచారణ షురూ..

**కడప, ఏప్రిల్ 19, పెన్ పవర్:** రాయలసీమ రాజకీయాలు అదో ట్రైప్. అక్కడ నేతలే ఎవ్రిథింగ్. ప్రజాప్రతినిధుల కనుసన్నల్లోనే ఏదైనా జరగాలి. అక్కడ నో రూల్స్. నో చట్టం. ఓన్లీ డిక్టేటర్‌షిప్. కాదూ కూడదు అంటే రక్తచరిత్రనే. దశాబ్దాలుగా అదే తీరు. గతంలో ఫ్యాక్షనిస్టులు ఇలాంటి దందాలు చేసేవారు. ఆ తర్వాత ఫ్యాక్షన్ ఖద్దరు చొక్కా తొడగడంతో.. రాజకీయ నేతలే రాయలసీమను శాసించారు. ఇదంతా గతం. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. చట్టం ఎవరికీ చుట్టం కాదంటోంది. కానీ, ఇప్పటికీ అక్కడక్కడా పాత వాసనలు కనిపిస్తూనే ఉన్నాయి. ఫ్యాక్షన్ మార్క్ ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఉదంతం కడప జిల్లాలో చర్చనీయాంశమైంది. ఏపీలోనూ రీసౌండ్ వస్తోంది. బీజుపీకి చెందిన జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డిపై తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. కడప జిల్లాలో అల్ట్రాటెక్ సిమెంట్స్‌ను ఎమ్మెల్యే బెదిరిస్తున్నట్టు చెబుతున్నారు. సంస్థలో ప్రతి పనికి సంబంధించిన అన్ని కాంట్రాక్టులను తనకు, తన వారికే ఇవ్వాలని ఎమ్మెల్యే పట్టుబడుతున్నారని అల్ట్రాటెక్ సిమెంట్స్ యాజమాన్యం ఆరోపిస్తోంది. ఇప్పటికే ఆదినారాయణరెడ్డికి కొన్ని కాంట్రాక్టులు ఇచ్చామని, అన్ని కాంట్రాక్టులు శాసనసభ్యుడుకే ఇవ్వడం సాధ్యం కాదని ఆ సంస్థ చెబుతోంది. ఆయన చెప్పినట్లు చేయకపోవడంతో తమ సిమెంట్ ఫ్యాక్టరీలకు రావాల్సిన ముడి పదార్థాల సరఫరాను ఆదినారాయణరెడ్డి అడ్డుకుంటున్నారని అల్ట్రాటెక్ కంపెనీ అంటోంది. సిమెంట్ పరిశ్రమలకు లారీలు వెళ్లకుండా వాహనాలు అడ్డుపెట్టి, తన మనుషులను కాపలా పెట్టారని చెబుతోంది.చిలమకూరు ప్లాంట్‌లో సిమెంట్ ఉత్పత్తి ఆగిపోయిందని, యర్రగుంట్ల ప్లాంట్‌లోనూ ఉత్పత్తి ఆగిపోయే పరిస్థితి రావడంతో.. జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని అల్ట్రాటెక్ వెల్లడించింది. ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడిన కలెక్టర్.. వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు జగదీశ్వర్‌రెడ్డితో సహా పలువురిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. అల్ట్రాటెక్ సిమెంట్స్‌కు ముడి పదార్థాల రవాణా పునరుద్ధరించారు.తనపై వచ్చిన ఆరోపణలపై ఆదినారాయణరెడ్డి స్పందించారు. అల్ట్రాటెక్ సిమెంట్స్ యాజమాన్యం వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని %మీూా% అన్నారు. ఎన్నిసార్లు చెప్పినా తీరు మార్చుకోవడం లేదని చెప్పారు. స్థానికులకు ఉపాధి దొరుకుతుందనే ఉద్దేశంతోనే గతంలో ఫ్యాక్టరీ నిర్మాణానికి సహకరించామని గుర్తుచేశారు. అల్ట్రాటెక్ సిమెంట్స్ తీరుతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారని.. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి కూడా తీసుకెళ్లానని %మీూా% చెబుతున్నారు. విదేశీ పర్యటన నుంచి ముఖ్యమంత్రి తిరిగొచ్చాక స్వయంగా కలిసి పరిస్థితి వివరిస్తానన్నారు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి.

## తిరుమల గోశాలలో ఏం జరుగుతోంది...

**తిరుమల, ఏప్రిల్ 19, పెన్ పవర్:** తిరుపతి శ్రీ వెంకటేశ్వర గో సంరక్షణశాల చుట్టూ రాజకీయ వివాదం రోజురోజుకూ ఉద్రిక్తంగా మారుతోంది. వైసీపీ నాయకుడు, మాజీ టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి..గత 3నెలల్లో టీటీడీ గోశాలలో 100కు పైగా గోవులు చనిపోయాయని ఆరోపించడంతో ఈ వివాదం మొదలైంది. అయితే గోవుల మరణాలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం, టీటీడీ నిర్లక్ష్యం కారణమని సంచలన వ్యాఖ్యలు చేశారు.గోశాల నిర్వహణలో లోపాలు, గోవులకు సరైన ఆహారం, వైద్య సంరక్షణ లేకపోవడం వల్లే ఈ మరణాలు సంభవించాయని భూమన ఆరోపించారు. అంతేకాక, గోశాల నిర్వహణ బాధ్యతలు అనుభవంలేని డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్‌కు అప్పగించారని విమర్శించారు. అయితే భూమున కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలపై స్పందించిన టీటీడీ వాటిని తోసిపుచ్చింది.గోశాలలో 100 గోవులు చనిపోయాయనే వాదనలను ఫేక్ న్యూస్ గా అభివర్ణించింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న చనిపోయిన గోవుల ఫొటోలు టీటీడీ గోశాలకు సంబంధించినవి కావని స్పష్టం చేసింది. అసలు భూమన ఈ విషయం ఎందుకు బయటకు చెప్పారనే దానిపై బీఆర్ నాయుడు వివరిస్తూ సస్పెండ్ అయిన మాజీ గోశాల అధికారి హరినాథ్ రెడ్డి ఇచ్చిన తప్పుడు సమాచారాన్ని భూమున ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.ఈ వివాదం నేపథ్యంలో టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్. నాయుడు, బోర్డు సభ్యుడు జి. భాను ప్రకాష్ రెడ్డి గోశాలను సందర్శించి, గోవులకు సరైన ఆహారం, వైద్య సదుపాయాలు అందుతున్నాయని స్పష్టం చేశారు. గత మూడు నెలల్లో 40-43 గోవులు వృద్ధాప్యం, వ్యాధుల కారణంగా మరణించాయని..ఇది సహజమైనదని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు.అయితే ఈవో చెప్పిన గోవుల సంఖ్యపై భూమన మరోసారి సందేహం వ్యక్తం చేస్తూ టీటీడీ అధికారులు, ఛైర్మన్, సీఎం చంద్రబాబు ఇచ్చిన సమాచారం వైరుధ్యంగా ఉందని విమర్శించారు. దీనిపై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు మరోసారి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఆనాటి ప్రభుత్వ వైఫల్యాలు బయటపడతాయనే భూమన కూటమి ప్రభుత్వంపై బురదచల్లే కార్యక్రమం చేస్తున్నాడని మండిపడ్డారు.అసలు హరినాథ్ రెడ్డి అన్నింటికి తెగించి భూమనకు సమాచారం ఇవ్వడం, దాన్ని వైసీపీ అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్ చేయడంతో విస్తృతంగా ప్రచారం చేయడం వెనుక అనేక ఆసక్తికరమైన విషయాలు దాగున్నాయట. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటుకాగానే టీటీడీని సమూళంగా ప్రక్షాళన చేయాలని భావించి వెంటనే చర్యలు చేపట్టింది.అందులో భాగంగా శ్రీవారి గోశాలపై విజిలెన్స్ విచారణ జరిపించింది. దీంతో నివేదిక బయటకు వచ్చింది. టీటీడీలో జరిగిన అక్రమాలను వెలికి తీయడంతో పాటు భవిష్యత్ లో అలాంటి తప్పులు జరగకుండా చర్యలు తీసుకోవడంలో భాగంగా విజిలెన్స్ నివేదిక బయటకు రాబోతుందని తెలిసిన వెంటనే వైసీపీ నేతలు ముందుగా గోశాలపై ఆరోపణలు చేయడం ప్రారంభించారంట. 100 ఆవులు చనిపోయినట్లు ప్రచారానికి తెరతీశారు. వైసీపీ సోషల్ మీడియా మొత్తం ఇలాంటి పోస్టులతోనే నిండిపోయిందట.గత ప్రభుత్వంలో టీటీడీలో జరిగిన దారుణాలు ఎక్కడ బయట పడతాయో అన్న భయంతో ముందుగానే రోడ్డెక్కి నిందలు వేస్తున్న వైసీపీ నేతల ప్రయత్నాల్లో భాగంగానే టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి కూటమి సర్కార్ పై లేనిపోని నిందలు వేసే ప్రయత్నం చేస్తున్నాడని తెలుగు తమ్ముళ్లు ఆరోపిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే ఆ నేరాలు ఘోరాలు జరిగాయని%ౌ%అవన్నీ కూటమి సర్కార్ పై రుద్దే ప్రయత్నం భూమన చేస్తున్నాడని మండిపడుతున్నారంట.వైసీపీ హయాంలో చాలా చోట్ల గోవులు లేకుండానే దాణా కొనుగోలు అంటూ భారీ అవినీతి చేసినట్లు విజిలెన్స్ నివేదికలో బయటపడిందట. అంతేకాదు గోవులకు నాసిరకం దాణా, కాలం చెల్లిన మందులు ఇచ్చి నోరులేని మూగజీవాల ప్రాణాలను బలిగొన్నట్లు రిపోర్టులో ఉందట. ఇవన్నీ ఎక్కడ బయటపడి తమ మెడకు చుట్టుకుంటాయో అన్న అనుమానంతోనే భూమన ఫేక్ ఫొటోలతో టీటీడీ ప్రతిష్టే కాదు..కూటమి సర్కార్ పై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారని అంతా టాక్ విన్పిస్తోంది. మరి గోశాల వివాదం ఇంతటితో ఆగిపోతుందా..మరిన్ని మలుపులు తిరుగుతుందా అనేది చూడాలి.

## ఏపీ ఎంపీల్లో విజయనగరమే టాప్

**విశాఖపట్టణం, ఏప్రిల్ 19, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ నుంచి 25 మంది ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అందులో తెలుగుదేశం పార్టీ నుంచి 16, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి నలుగురు, బిజెపి నుంచి ముగ్గురు, జనసేన నుంచి ఇద్దరు ఉన్నారు. అయితే వీరు పార్లమెంటుకు హాజరవుతున్న తీరు, సభలో వారు లేవనెత్తుతున్న ప్రశ్నలు, చర్చల్లో పాల్గొనడం పై ఓ రిపోర్టు విడుదలైంది. ఎంపీల పనితీరుపై పిఆర్ఎస్ ఇండియా సమాచారం సేకరించింది. 18వ లోక్సభ బడ్జెట్ సమావేశాలు ఇటీవల ముగిసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ రిపోర్టు నివేదికను బయటపెట్టింది పిఆర్ఎస్ ఇండియా. ఎంపీల హాజరు విషయానికి వస్తే.. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, అమలాపురం ఎంపీ జిఎం హరీష్ 99% పార్లమెంట్ సమావేశాలకు హాజరయ్యారు. విశాఖ ఎంపీ శ్రీ భరత్ 97%, చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు 93% తో రెండు మూడు స్థానాల్లో ఉన్నారు. హాజరులో ముందున్నది వీరే పార్లమెంటుకు 90 శాతానికి పైగా హాజరైన వారిలో ఏడుగురు ఎంపీలు ఉన్నారు. వారిలో కలిసేట్టి అప్పలనాయుడు, జిఎం హరీష్, శ్రీ భరత్, దగ్గుమల్ల ప్రసాదరావు, బస్తీపాటి నాగరాజు, అంబికా లక్ష్మీనారాయణ ఉన్నారు. అయితే వీరంతా తొలిసారిగా ఎంపీలుగా ఎన్నికైన వారే. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీ అవినాష్ రెడ్డి 54% హాజరుతో చివరి స్థానంలో ఉన్నారు.లోక్సభలో ప్రశ్నలు వేయడంలో సైతం విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మొదటి స్థానంలో ఉన్నారు. ఆయన ఏకంగా 89 ప్రశ్నలు వేసి రికార్డు సృష్టించారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి 84 ప్రశ్నలతో రెండవ స్థానంలో నిలిచారు. చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు, ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ 82 ప్రశ్నలు వేసి మూడో స్థానంలో నిలిచారు. కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ అత్యల్పంగా 22 ప్రశ్నలు అడిగారు.లోక్సభలో విషయానికి వస్తే తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు 22 చర్చల్లో పాల్గొని టాప్ గా నిలిచారు. వైయస్సార్సీపీకి చెందిన తిరుపతి ఎంపీ గురుమూర్తి 19 చర్చలతో రెండవ స్థానంలో నిలిచారు. జనసేన కు చెందిన మచిలీపట్నం ఎంపీ బాలసౌరి 18 చర్చలతో మూడో స్థానంలో ఉన్నారు. హిందూపురం ఎంపీ పార్థసారథి మాత్రం కేవలం ఒకే చర్చలో మాత్రమే పాల్గొన్నారు. అయితే ఏపీ నుంచి 25 మంది ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కానీ ఏపీ సమస్యలపై వారు ప్రశ్నించడం లేదన్న విమర్శ ఉంది. అయితే పార్లమెంటుకు ఎన్నికైన వారు మాత్రం హాజరు వేసుకోవడం, ప్రశ్నలు వేయడం, చర్చల్లో పాల్గొనడం లో ముందు వరుసలో నిలవడం విశేషం.

# టిమ్ డేవిడ్ అరుదైన రికార్డ్.. ఈ సీజన్‌లో ఎవరికీ సాధ్యం కాలేదు



**హైదరాబాద్ పెన్ పవర్:** రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫినిషర్ టిమ్ డేవిడ్ ప్రస్తుత ఐపీఎల్ సీజన్ లో అదరగొడుతున్నాడు. ఎవరు ఆడినా ఆడకపోయినా ఈ ఆసీస్ స్టార్ జట్టులో నిలకడగా ఆడుతూ తన పాత్రకు న్యాయం చేస్తున్నాడు. ఇప్పటివరకు ఆడిన మ్యాచ్ ల్లో 160 కి పైగా స్ట్రైక్ రేట్ తో బ్యాటింగ్ చేసి సూపర్ ఫామ్ లో ఉన్నాడు. శుక్రవారం (ఏప్రిల్ 18) చిన్న స్వామి వేదికగా పంజాబ్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో ఒక్కడే హాఫ్ సెంచరీ చేసి ఆర్సీబీ పరువు కాపాడాడు. 26 బంతుల్లోనే 5 ఫోర్లు, 3 సిక్సర్లతో 50 పరుగులు చేసి మ్యాచ్ మొత్తంలో టాప్ స్కోరర్ గా నిలిచాడు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ.. ఒక దశలో 42 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. 14 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్ లో టిమ్ డేవిడ్ ఒక్కడే లోయర్ ఆర్డర్ తో కలిసి జట్టు స్కోర్ ను 95 పరుగులకు చేర్చాడు. ఈ మ్యాచ్ లో ఆర్సీబీ ఓడిపోయినా ఈ ఆసీస్ స్టార్ బ్యాటింగ్ అభిమానులని ఆకట్టుకుంది. మ్యాచ్ ముగిసిన తర్వాత ప్లేయర్ ఆఫ్ మ్యాచ్ అవార్డు డేవిడ్ కు దక్కడం విశేషం. ఓడిపోయినా జట్టులోని ఆటగాడు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకోవడం ఈ సీజన్ లో ఇదే తొలిసారి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ తో పాటు మొత్తం మూడు అవార్డ్స్ డేవిడ్ గెలుచుకున్నాడు. సూపర్ స్ట్రైకర్ ఆఫ్ ది మ్యాచ్.. సూపర్ సిక్సస్ ఆఫ్ ది మ్యాచ్.. ఆన్ ది గో ఫోర్స్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు గెలుచుకున్నాడు. శుక్రవారం (ఏప్రిల్ 18) రాత్రి వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ పెర్ఫామెన్స్‌తో ఆకట్టుకున్న పంజాబ్ కింగ్స్ 5 వికెట్ల తేడాతో ఆర్సీబీని ఓడించి ఐదో విజయం ఖాతాలో వేసుకుంది. వర్షం కారణంగా 14 ఓవర్లకు కుదించిన పోరులో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆర్సీబీ 95/9 స్కోరు చేసింది. అనంతరం పంజాబ్ 12.1 ఓవర్లలోనే 98/5 స్కోరు చేసి గెలిచింది.

# సంజు శాంసన్, ద్రవిడ్ మధ్య విభేదాలు.. క్లారిటీ ఇచ్చిన హెడ్ కోచ్



**హైదరాబాద్ పెన్ పవర్:** రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజు సామ్సన్, ద్రవిడ్ మధ్య విభేదాలు ఉన్నాయనే వార్తలు సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్ తో మ్యాచ్ సందర్భంగా సంజు శాంసన్ ను సంప్రదించకుండానే సూపర్ ఓవర్ లో ఎవరిని దించాలో నిర్ణయించినట్టు టాక్. జట్టులో శాంసన్ కంటే ద్రవిడ్ ఎక్కువగా జోక్యం చేసుకుంటున్నాడని కొంతమంది ఆరోపించారు. అయితే ఈ పుకార్లను ఆ జట్టు ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ తీవ్రంగా ఖండించారు. శనివారం (ఏప్రిల్ 19) లక్నో సూపర్ జయింట్స్ తో జరగబోయే మ్యాచ్ కు ముందు జరిగిన విలేకరుల సమావేశంలో ద్రవిడ్ మాట్లాడారు. శాంసన్, ఫ్రాంచైజీకి మధ్య వస్తున్న వార్తలు “నిరాధారమైనవి” అని తెలిపారు. ప్లేఆఫ్ స్థానం కోసం జట్టు ఐక్యంగా ఉందని ఆయన తెలిపారు. సంజు సామ్సన్ జట్టు సమావేశంలో పాల్గొనడం లేదని, అక్కడ ద్రవిడ్ సహాయక సిబ్బందితో కొంతమంది ఆటగాళ్లతో చర్చలు జరుపుతున్నట్లు చూపించే వీడియో వైరల్ అవుతున్న తరుణంలో ఈ ఊహాగానాలు ప్రారంభమయ్యాయి. “ఈ నివేదికలు ఎక్కడి నుండి వస్తున్నాయో నాకు తెలియదు. సంజు మరియు నేను ఒకే మాట మీద ఉన్నాము” అని ద్రవిడ్ అన్నాడు. రాజస్థాన్ రాయల్స్ ఐపీఎల్ లో మరో కీలక మ్యాచ్ కు సిద్ధమవుతుంది. శనివారం (ఏప్రిల్ 19) లక్నో సూపర్ జయింట్స్ తో అమీ తుమీ తేల్చుకోనుంది. ఇప్పటివరకు ఆడిన ఏడు మ్యాచ్ ల్లో రాజస్థాన్ కేవలం రెండు మాత్రమే గెలిచింది. నేడు జరగనున్న మ్యాచ్ లో ఓడిపోతే ప్లే ఆఫ్ ఆశలు సంక్లిష్టం అవుతాయి. ఈ మ్యాచ్ లో రాజస్థాన్ కెప్టెన్ సంజు శాంసన్ ఆడతాడా లేదా అనే విషయంలో క్లారిటీ లేదు. ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచ్ లో బ్యాటింగ్ చేస్తూ గాయం కారణంగా మధ్యలోనే రిటైర్డ్ హర్ట్ గా వెనుదిరిగాడు.

# బాదేసిన బట్లర్.. గుజరాత్ టైటాన్స్‌కు ఐదో విజయం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025లో గుజరాత్ టైటాన్స్ ఐదో విజయం అందుకుంది. సొంతగడ్డపై దిల్లీ క్యాపిటల్స్ (%ఐవశ్రీష్ట్రఱ ఝఱజూఱ్ఝశ్రీం%)తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ 7 వికెట్ల తేడాతో గెలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన డీసీ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది. ఈ భారీ లక్ష్యాన్ని గుజరాత్ 19.2 ఓవర్లలో ఛేదించింది. వన్‌డౌన్ బ్యాటర్ జోస్ బట్లర్ (97లిబీ 54 బంతుల్లో 48 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్సులు) త్రుటిలో సెంచరీ మిస్ చేసుకున్నాడు. ఓపెనర్ సాయి సుదర్శన్ (36బీ 21 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) దూకుడుగా ఆడాడు. షెర్ఫాన్ రూథర్‌ఫోర్డ్ (43బీ 33 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సులు) రాణించాడు. చివరి ఓవర్‌లో గుజరాత్ విజయానికి 10 పరుగులు అవసరం కాగా.. రాహుల్ తెవాతియా (11లిబీ 3 బంతుల్లో) వరుసగా సిక్స్, ఫోర్ కొట్టి మ్యాచ్‌ను ముగించాడు. ఏడు మ్యాచ్‌ల్లో దిల్లీకిది ఇది రెండో ఓటమి. ఐపీఎల్‌లో గుజరాత్‌కు ఇదే అత్యధిక విజయవంతమైన లక్ష్యఛేదన. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిల్లీ.. బ్యాటర్లలందరూ సమష్టిగా రాణించడంతో భారీ స్కోరు చేసింది. ఓపెనర్లు అభిషేక్ పొరెల్ (18బీ 9 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), కరుణ్ నాయర్ (31బీ 18 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సులు) క్రీజులో ఉన్నంతసేపు మెరుపులు మెరిపించారు. తర్వాత వచ్చిన కేఎల్ రాహుల్ (28బీ 14 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) దూకుడుగా ఆడాడు. అక్షర్ పటేల్ (38బీ 32 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్సులు), ట్రిస్టన్ స్టబ్స్ (31బీ 21 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. చివర్లో అశుతోష్ శర్మ (37బీ 19 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సులు) విరుచుకుపడ్డాడు. గుజరాత్ బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ (4/41) అర్షద్ ఖాన్, సిరాజ్, ఇషాంత్ శర్మ, సాయి కిశోర్ ఒక్కో వికెట్ పడగొట్టారు

# ఈ మూవీలో ఎన్టీఆర్ ఫైట్స్ ఆ లెవల్లో?





శ్రీవల్లి లుక్‌లో మెరుస్తోంది

మాస్‌ని పదే పదే థియేటర్లకు రప్పించేందుకు ఐటమ్ పాట ఎంత ముఖ్యమో, యాక్షన్ సీన్స్, ఎమోషన్స్ కూడా అంతే ముఖ్యం. ముఖ్యంగా యాక్షన్ పార్ట్ అత్యంత కీలకం. కానీ రొటీన్ ఫైట్స్ తో అన్నిసార్లు మెప్పించడం కుదరదు. ప్రతిసారీ ఏదో ఒక కొత్తదనాన్ని చూపించాలి. అలా చూపించడంలో సక్సెసయ్యారు గనుకే ధూమ్, క్రిష్ ఫ్రాంచైజీలు అంత పెద్ద సక్సెసయ్యాయి. యాక్షన్ అడ్వెంచర్లకు ఎప్పుడూ ఆదరణ దక్కుతుందనడానికి ఇటీవలి బ్లాక్ బస్టర్లు పఠాన్, జవాన్ కూడా ఉదాహరణ.ఇప్పుడు ‘వార్ 2’లో హృతిక్ వర్సెస్ ఎన్టీఆర్ పోరాట సన్నివేశాలు ఎలా ఉండబోతున్నాయో! చూడాలని ఉవ్విళ్లూరుతున్నారు. ఈ మూవీపై దక్షిణాదిన ఆరాలు మొదలయ్యాయి. ఈ సినిమా ఈ ఏడాది దక్షిణాదిన మోస్ట్ అవైటెడ్ చిత్రాల్లో ఒకటిగా పాపులరవ్వడానికి ఫ్రాంచైజీలోకి ఎన్టీఆర్ ప్రవేశం ఒక కారణం. అందుకే తారక్ ని తెరపై ఎలా చూపించబోతున్నారో చూడాలని అభిమానులు చాలా ఆసక్తిగా వేచి చూస్తున్నారు.తాజా సమాచారం మేరకు ఎన్టీఆర్ యాక్షన్ సీన్స్ నెవ్వర్ బిఫోర్ గా ఉంటాయని, నెక్ట్స్ లెవల్ టేకింగ్ తో రక్తి కట్టిస్తాయని చెబుతున్నారు. బాలీవుడ్ స్టైల్ యాక్షన్ మేకింగ్ కి తారక్ పర్ఫెక్ట్ ఫిట్ అయ్యాడట. మునుపెన్నడూ చూడనంత కొత్తగా తారక్ ని చూస్తారు! అని చెబుతున్నారు. ఎన్టీఆర్ గత సినిమాల్లో యాక్షన్ వేరు.. ఈ సినిమాలో యాక్షన్ వేరు! అని లీక్ అందింది. తారక్ తన కెరీర్ లో అత్యంత స్టైలిష్ గా కనిపించబోతున్న మూవీ కూడా ఇదేనని చెబుతున్నారు.



మన్నారా చోప్రా యొక్క అద్భుతమైన లుక్‌లో మెరుస్తోంది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com